15-10-25 Samayam_Layout 1 10/15/2025 1:21 AM Page 1

SAMAYAM

epaper.samayamdaily.net

APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 14 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 15 అక్టోబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

## మావోయిస్టు అగ్రనేత మల్లోజుల అస్త్రసన్యాసం

**మహారాష్ట్ర సీఎం సమక్షంలో 60మందితో కలిసి లొంగుబాటు**





- వీరిలో సీసీ సభ్యుడు రూపేష్, ముగ్గురు డీకేఎస్ జడ్సీ సభ్యులు
- మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ
- పార్టీ తీరుపై కొంతకాలంగా అసంతృప్తి

తెలంగాణకు చెందిన తిప్పిరి తిరుపతి నం బాల తర్వాత మావోయిస్ట్ పార్టీ ప్రధాన కార్య దర్శిగా ఎన్నికైన క్రమం లో మల్లోజుల అస్త్ర సన్యాసం తీసు కుని పోలీసులు ఎదుట లొంగిపో వడం మావోయిస్టు పార్టీలో ప్రకం పనలు రేపుతోంది. మల్లోజుల వేణుగో పాల్ రావు సోదరుడు మల్లోజుల కో టేశ్వర్ రావు కిషన్ జీ కూడా మావో యిస్టు పార్టీ అగ్రనేతనే. బెంగాల్ ఎన్ కౌంటర్‌లో చనిపోగా, ఆయన భార్య మైనక్క కూడా ఇటీవలే తెలంగాణ పోలీసులు ముందు లొంగిపోయా రు. ఓ వైపు ఆపరేషన్ కగార్‌తో దిక్కు తోచని స్థితిలో ఉన్న మావోయిస్టు పార్టీకి.. పార్టీ అగ్రనేతలు కొందరు ఎన్ కౌంటర్‌లో చనిపోవడం, ఇంకొందరు పోలీసులు ముందు లొంగిపో వడంతో పార్టీ చరిత్రలో ఇప్పటి వరకు చూ డని సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది.

మిగతా 2 లో





## కదులుతున్న బస్సులో మంటలు

**ప్రయాణికుల్లో 15మంది సజీవ దహనం**

జైసల్మేర్, అక్టోబర్ 14: రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో మంగళవారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. థైయాట్ ప్రాంతంలోని మిలటరీ స్టేషన్ సమీపంలో కదులుతున్న ప్రైవేటు ట్రావెల్ బస్సులో మంటలు చెలరేగి 15 మంది సజీవదహనమయ్యారు. మరో 25 మంది గాయపడ్డారు. బస్సులోంచి దట్టమైన పొగలు రావడంతో డ్రైవరు వెంటనే బస్సులు నిలిపివేశారు. నేషనల్ హైవేపై బస్సు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకోవడంతో కిలోమీటర్ల వరకూ వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సమీపంలోని ఆర్మీ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక కార్యక్రమాలు చేపట్టారు. అగ్నిమాపక శకటాలు రంగంలోకి దిగి చుట్టుపక్కలకు మంటలు విస్తరించకుండా వెంటనే అదుపులోనికి తెచ్చాయి. ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా కాలిపోయింది. అయితే అగ్నిప్రమాదానికి కారణం ఏమిటనేది వెంటనే తెలియలేదు.

## విశాఖలో గూగుల్ అడుగు

**విశాఖపట్నంలో గూగుల్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు**

- రూ.88,628 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనున్న టెక్ దిగ్గజం
- ఏపీ ప్రభుత్వంతో ఢిల్లీలో అవగాహన ఒప్పందం
- 1.88 లక్షల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అంచనా
- భారత్‌లోనే తొలి 'గూగుల్ ఏఐ హబ్' విశాఖలో ప్రారంభం
- సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ఒప్పందాల మార్పిడి

**న్యూఢిల్లీ :** విశాఖపట్నంలోకి గూగుల్ అడుగుపెడుతోంది. ఐటి హబ్గా విశాఖను అభివృద్ధి చేస్తామన్న సిఎం చంద్రబాబు ఆ మేరకు గూగుల్‌తో మొదలు పెట్టారు. 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దిల్లీలో గూగుల్‌తో చారిత్రక ఒప్పందం కుదర్చుకుంది. తాజ్‌మాన్‌సింగ్ హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా

మిగతా 5 లో



### భారత్‌లో ఇదే గూగుల్ అతిపెద్ద పెట్టుబడి

సుమారు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రకటనపై ప్రధాని మోదీ హర్షం 'వికసిత భారత్'కు ఇది ఊతమిస్తుందన్న ప్రధాని

05

### ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ ఇప్పుడు విశాఖకు గూగుల్ డేటా సెంటర్

సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు

05






### పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య

కుటుంబ కలహాలే కారణం

.. వివరాలు 2లో



### లక్షా 30 వేలు

- సామాన్యులకు చుక్కలు చూపుతున్న బంగారం
- సంపన్నులను కలవర పెడుతున్న ధరలు
- లక్షా 30 వేలు దాటేసిన బంగారు ధర

02



### అడిగిన సమాచారం ఇవ్వాల్సిందే

ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీం ఆదేశం

.. వివరాలు 2లో



### తప్పిపోయిన పిల్లల కోసం నోడల్ అధికారులు

కేంద్రానికి సుప్రీం ధర్మాసనం ఆదేశం

.. వివరాలు 4లో



- విప్లవాత్మక మార్పులకు ఇదో శుభసూచిక
- విజినరీ లీడర్ చంద్రబాబు దూరదృష్టికి తార్కాణం
- ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం

## దేశంలో మొదటి ఏఐ సిటీగా విశాఖ

**అమరావతి :** దేశంలోని మొదటి ఎఐ సిటీగా విశాఖ మారబోతోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా ఆనందం వ్యక్తం చేశారు. సిటీ ఆఫ్ డెస్టినీ నుంచి వికసిత్ భారత్ దిశగా చారిత్రాత్మక అడుగు పడిందన్నారు.. ఈ ప్రాజెక్ట్ అందరకీ ఉపయోగపడుతుంది. యువత, రైతులు, వైద్యులు, మత్స్యకారులు, వ్యాపారవేత్తలు, మహిళలు, విద్యార్థుల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు. విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం ఢిల్లీ వేదికగా ఏపీ ప్రభుత్వం.. గూగుల్‌తో చారిత్రక ఒప్పందం కుదుర్చుకున్న విషయం విదితమే.. ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ, కమ్యూనికేషన్ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఏపీ మంత్రి నారా లోకేష్, గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ సహా పలువురు గూగుల్ ప్రతినిధులు

మిగతా 5 లో

### బనకచర్లపై ఏపీని నిరోధించండి

కేంద్రానికి మరోమారు తెలంగాణ లేఖ



02

### హైకోర్టు ఏకపక్ష స్టే

- రిజర్వేషన్ల ఆశలపై నీళ్లు చల్లారు
- బంద్‌తో బీసీల ఆకాంక్షను వెల్లడిస్తాం
- బంద్ పోస్టర్ ఆవిష్కరణలో ఆర్. కృష్ణయ్య



03



### ప్రధాని పర్యటనపై మంత్రి మండిపల్లి సమీక్ష

ప్రత్యేక బస్సులు ఏర్పాటుకు ఆదేశాలు

**అమరావతి :** ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. జీఎస్టీ తగ్గింపుపై మోదీని ఆయన అభినందించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని

మిగతా 2 లో




### ఇరిగేషన్‌శాఖలో భారీగా బదిలీలు

- 106మంది ఇంజినీర్ల ట్రాన్స్‌ఫర్
- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

02

15-10-25 Samayam_Layout 1 10/15/2025 1:21 AM Page 2







# పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య

**హైదరాబాద్, అక్టోబర్ 14:** హైదరాబాద్ బాలానగర్ ప్రాంతంలో విషాద ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల కారణంగా ఓ తల్లి తన ఇద్దరు చిన్నారులను హత్య చేసి, ఆ తర్వాత భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనలో మృతురాలును చల్లారి సాయిలక్ష్మి (27)గా గుర్తించారు. ఆమె భర్త అనిల్ కుమార్ తో కలిసి పద్మారావు నగర్ ఫేజ్-1, బాలానగర్ లో నివాసం ఉంటోంది. సాయిలక్ష్మికి ఇద్దరు కవల పిల్లలు చేతన్ కార్తికేయ, లాస్యతవల్లి ఉన్నారు. తాజాగా అందిన సమాచారం మేరకు గత కొంతకాలంగా భర్తతో వచ్చిన కుటుంబ విభేదాలు, వ్యక్తిగత సమస్యల నేపథ్యంలో తీవ్ర మనస్థాపానికి గురైన సాయిలక్ష్మి, ఆవేశంతో తన ఇద్దరు పిల్లలను చంపి అనంతరం బిల్డింగ్ పై నుంచి దూకి ప్రాణాలు తీసుకుంది. ఈ ఘటనతో ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# గురుకుల కాలేజీలో విద్యార్థిని ఆత్మహత్య



**జోగులాంబ గద్వాల, అక్టోబర్ 14:** జిల్లాలో విషాదం నెలకొంది. ఈ చదువు చదవలేక పోతున్నానని నోట్ రాసి గురుకుల కాలేజీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. అయితే ప్రేమ వేధింపులతోనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. గద్వాల జిల్లా మల్దకల్‌కు చెందిన ఉప్పరి నగేశ్ కుమార్తె ప్రియాంక (17) మహబూబ్‌నగర్ జిల్లా రాంరెడ్డిగూడ సోషల్ వెల్ఫేర్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతోంది. సోమవారం బాత్‌రూంలోని కిటికీకి ప్రియాంక ఉరివేసుకుంది. ఇది గమనించిన తోటి విద్యార్థులు కాలేజీ సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో వెంటనే వారు ఆస్పత్రికి తరలించారు. కానీ పరిస్థితి విషమించడంతో మంగళవారం తెల్లవారుజామున ప్రియాంక మృతిచెందింది. హాస్టల్‌లో ఉండటం తనకు ఇష్టం లేదని మూడు రోజుల క్రితం ప్రియాంక తన తల్లిదండ్రులకు ఫోన్ చేసింది.. అయితే అక్కడకే ఉండి చదువుకోవాలని ఆమె తండ్రి చెప్పాడని పోలీసులకు తోటి విద్యార్థులు తెలిపారు.

# నీటిపాదరుదల శాఖలో కుదపు

## 106మంది ఇంజనీర్ల తక్షణ బదిలీ

హైదరాబాద్, అక్టోబర్ 14: నీటిపారుదల శాఖలో అవినీతి అధికారుల వ్యవహారం కలకలం రేపుతున్న తరుణంలో ..హైదరాబాద్ సర్కిల్‌తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా 106 మంది ఇంజినీర్లను బదిలీ చేస్తూ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్‌వోసీల జారీ విషయంలో ఇంజినీర్లపై వచ్చిన ఆరోపణల ఆధారంగా ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. బదిలీ అయిన ఇంజినీర్లలో ఈఈలు, డీఈఈలు, ఏఈఈఈలు ఉన్నారు. గతంలో వచ్చిన ఆరోపణలతోపాటు, క్షేత్ర స్థాయిలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు రావడంతో సమూల ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం క్షేతస్థాయి ఇంజినీర్లను బదిలీ చేసింది. హైదరాబాద్ సర్కిల్ పరిధిలోనే 60 మందికిపైగా ఇంజినీర్లపై బదిలీ వేటు వేయడం గమనార్హం. వీరంతా ఒకేచోట తిష్టవేసి అక్రమలకు పాల్పడుతున్నారని ప్రభుత్వానికి నివేదికలు అందాయి. దీంతో వీరిని బదిలీలతో సమస్యకు చెక్ పెట్టాలని చూస్తోంది.

# అడిగిన సమాచారం ఇవ్వాల్సిందే

## ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిట్ అధికారులు అడిగిన సమాచారం ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు ఇవ్వాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసులో క్లౌడ్, యాపిల్ క్లౌడ్ సమాచారం ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. యూజర్, పాస్‌వర్డ్‌ల సమాచారం ఇవ్వాలని జస్టిస్ నాగరత్న ధర్మాసనం ఆదేశించింది. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో సమాచారం తీసుకోవాలని సిట్‌కు సూచించింది. సమాచారం చెరిపేందుకు యత్నించినట్లు తేలితే తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని కోర్టు పేర్కొంది. ఈ మేరకు ఈ కేసులో ప్రధాన నిందితుడు, మాజీ డీఎస్పీ ప్రభాకర్ రావు సిట్ అధికారులు కోరిన సమాచారాన్ని తప్పనిసరిగా అందించాలంటూ సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ నాగరత్న ధర్మాసనం ఈ ఆదేశాలను జారీ చేస్తూ, దర్యాప్తు పక్రియలో సహకరించడం ప్రతి నిందితుడి బాధ్యత. సిట్ అడిగిన వివరాలు ఇవ్వకపోవడం చట్టవిరుద్ధం, అని వ్యాఖ్యానించింది. ముఖ్యంగా ప్రభాకర్ రావు తన క్లౌడ్ డేటా, అలాగే యాపిల్ క్లౌడ్‌లో ఉన్న సమాచారం మొత్తం సిట్‌కు అందించాలన్నది కోర్టు స్పష్టం చేసింది. అదేవిధంగా, ఆన్‌లైన్ ఖాతాలకు సంబంధించిన యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లు కూడా సిట్ అధికారులు పొందేలా చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే, ఆ సమాచారం సేకరణ సమయంలో ఫోరెన్సిక్ నిపుణులు తప్పనిసరిగా హాజరై ఉండాలని కూడా కోర్టు సూచించింది. ఇది దర్యాప్తు పారదర్శకతను నిర్ధారించడమేనని పేర్కొంది. తద్వారా, సిట్ అధికారులు ఫోరెన్సిక్ బృందం సమక్షంలో డిజిటల్ ఆధారాలను సేకరించి దర్యాప్తును కొనసాగించవచ్చు. ప్రభాకర్ రావు లేదా ఇతర నిందితులు ఆ సమాచారాన్ని చెరిపేందుకు లేదా మార్చేందుకు యత్నించినట్లు తేలితే, ఆ అంశంపై తదుపరి కఠిన చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు హెచ్చరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈ తీర్పు సిట్ దర్యాప్తుకు మరింత బలం చేకూర్చనుంది. డిజిటల్ ఆధారాలు సేకరణకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన స్పష్టమైన మార్గదర్శకాలు, ఈ కేసులో కొత్త మలుపు తిప్పే అవకాశముందని న్యాయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక ప్రభాకర్ రావు సిట్ ఆదేశాలను పాటించి వివరాలు సమర్పిస్తారా లేదా అనే అంశం, రాబోయే రోజుల్లో ఈ కేసు దిశను నిర్ణయించనుంది.


# బనకచర్లపై ఎపిని నిరోధించండి

**హైదరాబాద్,అక్టోబరు14 :** పోలవరం- బనకచర్ల లింకు ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వాన్ని నిలువరించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా లేఖ రాశారు. బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో గతంలోనే ఫిర్యాదు చేసినట్లు లేఖలో గుర్తు చేశారు. డీపీఆర్ తయారీ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే, నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింక్ ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, గోదావరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులకు లేఖ రాసింది. తాజాగా కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి లేఖ రాశారు. పోలవరం - బనకచర్ల విషయంలో ఏపీ ముందుకెళ్లకుండా నిలువరించాలని కోరారు. టెండర్, భూసేకరణ విషయంలో ముందుకెళ్లకుండా చూడాలని కోరారు.

# మావోయిస్టు అగ్రనేత మల్లోజుల అస్త్రసన్యాసం

**ముంబై, అక్టోబర్ 14:** మావోయిస్టు పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనూ పోలీసులకు లొంగిపోయారు. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో ఆయన పోలీసులకు లొంగిపోయారు. కొద్దిరోజుల కిందట తన సోదరుడు మల్లోజుల కోటేశ్వరరావుకు కిషన్‌జీ పేరుతో వేణుగోపాల్‌రావు ఒక లేఖ రాశారు. అందులో మావోయిస్టు పార్టీ విధానాలపై వేణుగోపాల్‌రావు కొంతకాలంగా అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది. విప్లవోద్యమాన్ని విజయవంతంగా నడిపించడానికి బహిరంగంగా ప్రజల్లోకి వెళ్లడం మినహా మరో మార్గం లేదంటూ మావోయిస్టు పార్టీకి ఆయన రాసిన మరో లేఖ కలకలం రేపింది. దాని తర్వాత ఆయన మావోయిస్టు పార్టీని వీడారు. అనివార్య కారణాలతో పార్టీని వీడుతున్నానని.. ఇకపై పార్టీలో కొనసాగబోనని ప్రకటించారు. ఈ క్రమంలోనే 60 మందితో కలిసి గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయారు. ఆయన రాసిన లేఖలో వివరాలు ఇలా ఉన్నాయి. నిన్నటి పొరపాట్లను విశ్లేషించుకోవడం ద్వారా నేడు, రేపు వాటిని నివారించడం ఎలాగో మనం నేర్చుకుంటాం. తప్పుల నుంచి గుణపాఠాలు తీసుకోవడం రోగం రాకుండా టీకా తీసుకోవడం వంటిది. విప్లవోద్యమాన్ని కూడా అదే తీరుగా నడిపించగలుగుతాం. ఇది నల్లేరు మీద బండిలా సాగే పని ఎంతమాత్రం కాదు. తీవ్రమైన అధ్యయనం, ఓపికతో, త్యాగాలతో కూడిన విప్లవాచరణ' అని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ పేర్కొన్నారు. ఈ మేరకు మావోయిస్టు పార్టీకి ఆయన 22 పేజీలతో కూడిన సుదీర్ఘ లేఖను ఈ నెల 6వ తేదీన విడుదల చేశారు. మావోయిస్టు పార్టీలో తీవ్రమైన అంతర్గత సంక్షోభం ఉన్నదని, ఆయుధ పోరాటాలను తాతాలికంగా విరమించాలని ఆ లేఖలో కోరారు. దశాబ్దాల తరబడి తప్పుడు విధానాలే తీవ్రమైన నష్టాలకు కారణమని, 'సైన్యం తప్ప రహస్య పార్టీ లేదు' అని ఆయన ఖరాకండిగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో తాతాలికంగా సాయుధ పోరాటాన్ని విరమించి, ప్రజల మధ్యకు బహిరంగంగా వెళ్లాలని ఆయన క్యాడర్‌ను కోరారు. పార్టీకి తీవ్ర నష్టాన్ని కలిగించిన మౌలికమైన తప్పిదాలను సరిదిద్దుకోవడానికి సైన్యంతో ఉంటే సాధ్యం కాదని వేణుగోపాల్ స్పష్టం చేశారు. 'విప్లవపార్టీ లేకుండా విప్లవమే లేదు' అనే లెనిన్ సూత్రాన్ని విస్మరించడం వల్ల, మావోయిస్టులకు సైన్యం తప్ప రహస్య పార్టీ లేని స్థితి ఏర్పడిందని విమర్శించారు. ప్రస్తుతమున్న ఏసీ, డీవీసీ వంటి పార్టీ కమిటీలన్నీ పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) వెంట, సైనిక దుస్తులలో సాయుధులుగా ఉండటం బహిరంగ రహస్యమేనని అన్నారు. వీటిని శత్రువుకు అబేధ్యమైన రహస్య పార్టీ నిర్మాణాలుగా పరిగణించలేమని, ఇదే బలహీనత శత్రువుకు పార్టీని నిర్మూలించేందుకు పూర్తి అవకాశాన్ని ఇచ్చిందని పేరొన్నారు. 2007లో జరిగిన పార్టీ కాంగ్రెస్‌లో దండకారణ్యం, బీహార్-జార్ఖండ్‌లలో బేస్ ఏరియాలను నిర్మించే కేంద్ర కర్తవ్యాన్ని చేపట్టడం రెండో వ్యూహాత్మక తప్పిదమని వేణుగోపాల్ విమర్శించారు. పార్టీ బలాన్ని అతిగా అంచనా వేసి, శత్రువు బలాన్ని తకువ చేసి చూశామన్నారు. 2011 నుండే కిందిస్థాయి కామ్రేడ్స్ ఈ తప్పును సరిదిద్దుకోవాలని కోరినప్పటికీ, సీసీ పట్టించుకోలేదని అన్నారు. ఒక దశాబ్దం పాటు నష్టపోయామని తెలిపారు. ఇప్పటికైనా అమరుల రక్తతర్పణం నుండి గుణపాఠాలను తీసుకుందామని పేర్కొన్నారు. రహస్య, చట్టబద్ధ పోరాటాల మధ్య సమన్వయాన్ని కొనసాగించడంలో సెంట్రల్ కమిటీ పూర్తిగా విఫలమైందని ఇది మూడో తప్పిదమని వేణుగోపాల్ అభిప్రాయపడ్డారు. 2006 నూతన అటవీ చట్టం ప్రకారం ప్రభుత్వం ఇచ్చే భూమి పట్టాలను 'బేస్ ఏరియాలు నిర్మిస్తున్నామనే ధీమాతో' వ్యతిరేకించాం. దండకారణ్యంలోని రైతులకు మన జనతన సరార్‌లే పట్టాలిస్తాయని చెప్పాం, కానీ ఆ పట్టాలకు వ్యవస్థలో గుర్తింపు లేదనే ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను విస్మరించామని తెలిపారు. ప్రజలు తమ జీవితావసరాల కోసం అనివార్యమైన ఆధార్ కార్డులు తెచ్చుకోవడాన్ని కూడా పార్టీ వ్యతిరేకించడం, ప్రజలు దొంగచాటుగా ప్రభుత్వ అధికారుల వద్దకు వెళ్లి వాటిని పొందాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేరొన్నారు. 'ఇప్పుడు మనకు సానుకూల మార్పు కావాలి. ఉద్యమాన్ని కాపాడుకోవడం, క్యాడర్‌ను రక్షించుకోవడం కావాలి. అనవసర త్యాగాలకు అంతం పలుకుదాం. నూతన పద్ధతులలో పురోగమిద్దాం. అంతిమ విజయం ప్రజలదే' అంటూ మల్లోజుల తన లేఖను ముగించారు. తాను కేంద్ర కమిటీలో





28 ఏండ్లు, పొలిట్ బ్యూరోలో 18 ఏండ్లు సభ్యుడిగా ఉన్నట్టు మల్లోజుల తెలిపారు. ప్రస్తుతం ఉద్యమం ఎదురొంటున్న వైఫల్యాలకు, భారీ నష్టాలకు నైతిక బాధ్యత వహిస్తూ, యావత్ పార్టీ క్యాడర్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పారు. ఇంతటి నష్టాలకు దారితీసిన నాయకత్వంలో కొనసాగడానికి అనర్హుడిని అని ప్రకటించారు. గతంలో దివంగత ప్రధానకార్యదర్శి కామ్రేడ్ బసవరాజు (నంబాల కేశవరావు) కూడా ప్రభుత్వంతో శాంతి చర్చల పక్రియను ప్రారంభించారని, ఏప్రిల్ 2025 నాటికి ఈ నిర్ణయం అనివార్యమని భావించారని గుర్తు చేశారు.



# సుప్రీంలో అనుకూల తీర్పు రావచ్చు

## హైకోర్టు తీర్పు తమకు నిరాశ కలిగించింది.. ఎస్ఎల్‌పి విచారణ రేపు వచ్చే ఛాన్స్

## మీడియాతో టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14:** పాత పద్ధతిలోనే ఎన్నికలు వెళ్లాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు బాధాకరమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎస్ఎల్‌పీ గురువారం నాడు విచారణకు వస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. సుప్రీం కోర్టులో తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పుడు అన్ని పార్టీలు మద్దతిచ్చాయని, ఇప్పుడు మాట మారుస్తున్నాయని అన్నారు. ఇదిలావుంటే బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ఈ నెల 9వ తేదీన హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో ఈ ఎస్ఎల్‌పీ పిటిషన్ వేసింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి విధిస్తున్నట్లు రాజ్యాంగంలో ఎక్కడా నిబంధనలు లేవని ఎస్ఎల్‌పీలో తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. సుప్రీంకోర్టు మాత్రమే దాన్నో మార్గదర్శక సూత్రంగా నిర్దేశించిందనీ పిటిషన్‌లో పేర్కొంది. ప్రత్యేక సందర్భాల్లో రిజర్వేషన్లు కల్పించవచ్చని ఇందిరా సాహ్ని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, జనహిత్ అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసుల్లో సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తుచేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఎంతమేరకు రిజర్వేషన్లు కల్పించాలన్న అంశంపై సమగ్ర, శాస్త్రీయ అధ్యయనం తెలంగాణలో జరిగిందని.. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే 2024-25లో రాష్ట్ర జనాభాలో 56.33శాతం మంది బీసీలు ఉన్నారని తెలిపింది. రాహుల్ రమేశ్ వాఘ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో సుప్రీంకోర్టు సమర్థించిందని పేర్కొంది. తమిళనాడు గవర్నర్‌పై ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రస్తావించింది. ప్రభుత్వం శాసనసభలో ఆమోదించి పంపిన బిల్లులకు మూడు నెలల్లోపు గవర్నర్ ,రాష్ట్రపతి ఆమోదం తెలుపకపోతే వాటికి ఆమోదముద్ర వేసినట్లుగానే భావించాల్సి ఉంటుందని.. ఈ విషయాలను పరిగణలోకి తీసుకోవాలంటూ పిటిషన్ లో పేర్కొంది. న్యాయం తమవైపు ఉందని మహేశ్ గౌడ్ అన్నారు. సుప్రీంలో తప్పకుండా అనుకూల తీర్పు వస్తుందని అన్నారు.

## లక్షా 30 వేలు దాటేసిన

# బంగారు తులం ధర

**హైదరాబాద్, అక్టోబర్ 14:** సామాన్యులను దూరం చేసుకుంటున్న బంగారం సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. దేశీయ మార్కెట్‌లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు, పండగల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తోంది. హైదరాబాద్‌లో రూ.1.30 లక్షలు దాటి పరుగులు పెడుతోంది.మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3,000 ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది.మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో తులం బంగారం ధర రూ.2,720 పెరిగి మునుపెన్నడూ లేనివిధంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,830కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,21,150గా ఉంది. ఇక హైదరాబాద్‌లో కిలో వెండి ఒక్కరోజులోనే రూ.3వేలు పెరిగి రూ.1,86,200కి చేరింది. 2025లో బంగారం ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే దాదాపు 50 శాతానికి పైగానే ధరలు పెరిగాయి. 2022తో పోలిస్తే మొత్తం పెరుగుదల 140 శాతానికి చేరుకుంది. ఈ నెల 18న ధనత్రయోదశి వస్తున్నది. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. అయితే మార్కెట్‌లో ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా.. అప్పటికల్లా రేట్లు ఇంకా పెరిగిపోవచ్చన్న అంచనాలైతే ఉన్నాయి. ఇదే జరిగితే 24 క్యారెట్ గోల్డ్ 10 గ్రాములు రూ.1,50,000 దాటిపోవచ్చన్న అభిప్రాయాలైతే బలంగా వినిపిస్తున్నాయి. అటు వెండి ధర కూడా భారీగా పెరుగుతోంది. దాదాపు రూ.2 లక్షలకు చేరువైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.1,85,763గా ఉంది. అంతర్జాతీయ విపణిలోనూ పసిడి ధర విపరీతంగా పెరుగుతోంది. ఔన్సు ధర 4,115 డాలర్లుగా ఉంది. ఔన్సు వెండి ధర 51 డాలర్లు దాటింది. అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈక్రమంలోనే గోల్డ్ ఈటీఎఫ్‌లకు గిరాకీ విపరీతంగా ఉంటోంది. సెప్టెంబరులో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల (గోల్డ్ ఈటీఎఫ్)లో నిధుల ప్రవాహం పెరిగింది. ఆగస్టులో వీటిలోకి రూ.2,190 కోట్ల పెట్టుబడులు రాగా, సెప్టెంబరులో ఈ మొత్తం నాలుగింతలై రూ.8,363 కోట్లకు చేరింది. మరోవైపు, ధనత్రయోదశితో పాటు రాబోయే పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో పసిడికి మరింత డిమాండ్ ఉంటుందని బులియన్ వర్గాలు అంచనా వేశాయి. వచ్చే ఏడాది ఆరంభం నాటికి బంగారం ధర రూ.1.50 లక్షలకు చేరొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# గ్రూప్-2 విజేతలకు 18న నియామక పత్రాలు

## సీఎం రేవంత్ చేతుల మీదుగా శిల్పకళా వేదికలో అందచేత

## ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన సీఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్,అక్టోబరు14:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్-2 అభ్యర్థులకు ఈనెల 18 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. 18 తేదీ సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో సచివాలయంలో మంగళవారం సీఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రూప్-2 ద్వారా ఎంపికైన 783 మంది అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందిస్తారని తెలిపారు. వీరిలో దాదాపు 16 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారని. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులందరినీ ఆహ్వానిస్తున్నట్లు సీఎస్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అభ్యర్థితో పాటు వారి కుటుంబ సభ్యులను సాయంత్రం 4 గంటల లోపు శిల్పకళా వేదికలో అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, సాధారణ పరిపాలన, రెవిన్యూ, వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్‌లో ఉంటారు కాబట్టి, వీరికి ప్రభుత్వ సర్వీస్ పట్ల ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.



సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, రిజ్వి, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీకే శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

# గురుకులాలకు గ్రీన్ ఛానెల్‌లో నిధులు

- రేవంత్ మాటలు నమ్మశక్యంగా లేవు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, అక్టోబరు 14:** గురుకులాకు గ్రీన్ ఛానెల్‌లో నిధులు విడుదల చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు నీటి మూటలేనా? అని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రశ్నించారు. కమిషన్‌లు రావనే ఆయన గురుకులాలకు నిధులు కేటాయించడం లేదా..? అని విమర్శించారు. హామీలతో మభ్యపెట్టడం, ఆ తర్వాత మాట మార్చడమే రేవంత్ అనుసరిస్తున్న సిద్ధాంతమా..? అని నిలదీశారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. 'రేవంత్ రెడ్డి మాటలకు, చేతలకు పొంతన ఉండదనడానికి గురుకులాలకు కేటాయించిన చాలీచాలని నిధులే ఉదాహరణ. రాష్ట్రంలోని 1024 గురుకులాలకు కేవలం రూ.60 కోట్లు కేటాయించి, గోరంతను కొండంతగా చెప్పుకోవడం సిగ్గుచేటు. రూ.12 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తామని ప్రచారం చేసుకుంటున్న రేవంత్ రెడ్డికి ఆరున్నర లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బిడ్డలు చదివే గురుకులాలకు కనీసం రూ.100 కోట్లు కేటాయించే మనసు లేదా..?' అని ప్రశ్నించారు. 'కమిషన్లు రావనే గురుకులాలకు నిధులు కేటాయించడం లేదా? మీరు కేటాయించిన చాలీచాలని నిధులతో సిబ్బంది వేతనాలు, మోటార్ల మరమ్మతులు, అత్యవసర పనులు ఎలా సాధ్యం? చిత్తశుద్ధిలేని సమీక్షలతో గురుకులాలకు ఏం ప్రయోజనం? ఒకవైపు సమస్యల వలయంలో గురుకులాలు కొట్టుమిట్టాడుతుంటే తూతూమంత్రంగా సమీక్ష నిర్వహించడం దుర్మార్గం. గురుకులాలకు నిత్యావసరాలు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారు? పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు, స్టిచ్చింగ్ ఛార్జీలు ఎప్పుడిస్తారు? అ÷-దదె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు అ÷-దదె బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు? నెలలుగా పెండింగ్‌లో ఉన్న తాత్కాలిక సిబ్బంది వేతనాలు ఎప్పుడిస్తారు?' అని హరీశ్‌రావు నిలదీశారు. గురుకులాల మీద ప్రభుత్వానికి పట్టింపు ఉంటే విద్యార్థులు ఎందుకు నిరసనలు తెలియజేస్తున్నారు? బడిబాట పట్టాల్సిన విద్యార్థులను, ఆందోళన బాట పట్టించింది కాంగ్రెస్ ప్రభుత్వం. రేవంత్ రెడ్డీ మీ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతిని దిగజార్చారు. విష వలయాలుగా మార్చారు. అపఖ్యాతిని మూటగట్టుకున్నారు' అని మండిపడ్డారు. 22 నెలలుగా గురుకులాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికై అవసరమైన నిధులు విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# హైకోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చింది



- రిజర్వేషన్ల ఆశలపై నీళ్లు చల్లారు
- బంద్‌తో బీసీల ఆకాంక్షను వెల్లడిస్తాం
- బంద్ పోస్టర్ ఆవిష్కరణలో ఆర్. కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబరు 14:** బీసీల వాదన వినకుండా తెలంగాణ హైకోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చిందని బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి కన్వీనర్ ఆర్ కృష్ణయ్య వ్యాఖ్యానించారు. తామంతా రిజర్వేషన్ల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో నోటికాడ బుక్క ఎత్తిపోయిందన్నారు. ఇది తమను ఎంతగానో ఆందోళనకు గురిచేసిందన్నారు. మంగళవారం బీసీ సంఘాల తెలంగాణ బంద్ పోస్టర్స్‌ని ఆర్.కృష్ణయ్య, కోదండరాం, జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘాల నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్స్‌పై హైకోర్టు స్టే ఇవ్వడంతో న్యాయం జరుగలేదని పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇచ్చి బీసీల నోటికాడి ముద్దను లాక్కుందని విమర్శించారు. బీసీలకు అవమానం, అన్యాయం జరిగిందని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సంఘాలు చెప్పిన అంశాలు ఆమోదయోగ్యంగా ఉన్నాయని టీజేఎస్ అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. బీసీ బంద్‌కి ఇప్పటికే సంపూర్ణ మద్దతు ప్రకటించామని కోదండరాం పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్స్‌ని అడ్డుకోవద్దని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ నెల 18వ తేదీన నిర్వహించే తెలంగాణ బంద్‌కి సంపూర్ణ మద్దతు తెలపాలని బీసీ జేఏసీ తెలంగాణ జన సమితి నేతలు తమ కార్యాలయానికి వచ్చి అడిగారని తెలిపారు. తమ కంటే ముందే బంద్‌కి కోదండరాం సంపూర్ణ మద్దతు తెలిపారని గుర్తుచేశారు. కోదండరాం మద్దతుతో బంద్ వందశాతం సక్సెస్ అయినట్లేనని చెప్పుకొచ్చారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన నాయకుడు కోదండరాం అని ప్రశంసించారు. తెలంగాణలోని రెండున్నర కోట్ల బీసీల హక్కుల కోసం ఈ బంద్ చేస్తున్నట్లు వివరించారు. తెలంగాణ సమాజం ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కులగణన చేపట్టిందని గుర్తుచేశారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్స్ కోసం బిల్లు రూపకల్పన చేశారని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బీసీల నోటికాడి ముద్దను కొంతమంది లాక్కుంటున్నారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్స్ వ్యతిరేకులారా.. జనాభా దామాషా ప్రకారం తమ వాటా తమకు కావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని సూచించారు. అఖిల పక్షాన్ని రాష్ట్రపతి, ప్రధానిని కల్పించాలని కోరారు. రాష్ట్రపతి, ప్రధాని అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే.. వారి ఇళ్ల ముందు ధర్నా చేపట్టాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ సూచించారు.

# తుమ్మల, పొన్నంకు మానవత్వం ఉందా

- మాగంటి సునీతను అవమాన పరుస్తారా
- మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాస గౌడ్



**హైదరాబాద్, అక్టోబర్ 14:** మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లకు మానవత్వం ఉందా? వాళ్లు మనుషులేనా? అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఆడబిడ్డ అయిన మాగంటి సునీతను అవమానించడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గోపన్న అమర్ రహే అంటుంటే, తన భర్త గోపినాథ్‌ను గుర్తు చేసుకొని మాగంటి సునీత ఏడుస్తుంటే డ్రామా అంటారా తుమ్మల నాగేశ్వరరావు? కమ్మ సామాజిక వర్గం ఓటు వేస్తే గెలిచిన తుమ్మల, అదే వర్గానికి చెందిన నేత గోపినాథ్ సతీమణిని డ్రామా అంటారా? అని ప్రశ్నించారు. మాగంటి సునీతకు మంత్రుల వ్యాఖ్యలు తీవ్ర మనస్తాపం కలిగించాయని, వారు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రుల మాటలను తెలంగాణ ఆడబిడ్డలు గమనించాలి అని ఆయన వ్యాఖ్యానించారు. యువకుడు..అలాగే, ప్రెస్ మీట్ సమయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి మంత్రుల పక్కనే కూర్చున్నా, ఆడబిడ్డ అవమానింపబడుతుండగా మౌనంగా ఉన్నారని గౌడ్ విమర్శించారు. రాజీవ్ గాంధీ చనిపోయినప్పుడు పార్టీలకతీతంగా అందరం బాధ పడ్డామని, ఇప్పుడు మాగంటి సునీత తన భర్తను గుర్తుచేసుకొని ఏడుస్తుంటే దాన్ని డ్రామా అంటారా? ఇది సిగ్గుచేటు అని మండిపడ్డారు. మాగంటి సునీత భావాలను దెబ్బతీసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లు వెంటనే క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

## పొన్నం, తుమ్మల క్షమాపణలు చెప్పాలి

### ఎమ్మెల్సీ తాతా మధు డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 14:** 'మీరు చనిపోతే మీ భార్యలు ఏడవరా..?' అని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు మండిపడ్డారు. వాళ్లు చనిపోతే వాళ్ల భార్యలు ఏడుస్తారో లేదో మంత్రులే చెప్పాలన్నారు. తెలంగాణ మహిళలకు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతో మంత్రులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు వెన్నులో వణుకుపుడుతోందని అన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ మహిళా లోకాన్ని అవమానించే విధంగా, చిల్లరగా మాట్లాడారని తాతా మధు విమర్శిం చారు. ఇలాంటి నికృష్టమైన మంత్రులు తెలంగాణలో ఉండటం దురదృష్టకర మన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ చనిపోతే అందరూ సానుభూతి చూపారని, కానీ ఇలా నీచంగా మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్.. మేయర్ విజయలక్ష్మిని, విజయారెడ్డిని పక్కన పెట్టుకుని మాగంటి సునీతపై కామెంట్స్ చేశారని మధు మండిపడ్డారు. పాలేరు ఉప ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరరావు.. రాంరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి సుచరితపై గెలిచారని గుర్తుచేశారు. ఆడబిడ్డలు, భర్తలు చనిపోయిన వారిని అవమానించే విధంగా మంత్రులు మాట్లాడారని ఆరోపించారు.

# మంత్రుల మధ్య విభేదాలు అబద్ధం



మీడియా చిట్‌చాట్‌లో మంత్రి ఉత్తమ్

**నల్గొండ,అక్టోబరు14 :** ఇరిగేషన్ శాఖలో అవినీతి ఆరోపణలు అవాస్తవమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తన శాఖ, తన జిల్లా అభివృధి పనులపై తాను ఫోకస్ పెట్టానని వ్యాఖ్యానించారు. మంత్రుల మధ్య సమన్వయం ఉందని.. విబేధాలు లేవని క్లారిటీ ఇచ్చారు. మంగళవారం ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. తన శాఖలో బదిలీలు నిబంధనల ప్రకారం జరిగాయని.... ప్రాసెస్ అంతా తానే దగ్గరుండి చూశానని చెప్పుకొచ్చారు. నీటి వాటాల్లో తెలంగాణ హక్కుల కోసం పోరాటం చేస్తూనే ఉన్నామని ఉద్ఘాటించారు. కర్ణాటకలో కాంగ్రెస్, మహారాష్ట్రలో బీజేపీ, ఏపీలో టీడీపీ ఉన్నా తమ హక్కులను వదులుకోబోమని స్పష్టం చేశారు. బనకచర్ల, ఆల్మట్టిపై తాము నిబంధనల ప్రకారం ÷ట్ చేస్తున్నామని తెలిపారు. కృష్ణా, గోదావరిలో నీటి వాటాల కోసం తమ ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో పనిచేస్తోందని పేర్కొన్నారు. త్వరలోనే తాము మహారాష్ట్ర వెళు న్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు. కేసీఆర్ పదేళ్లలో చేసింది ఏమీలేదని ఆక్షేపించారు. కాళేశ్వరం పేరుతో మిగతా ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. కాళేశ్వరం నీళ్లు లేకున్నా... భారతదేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పంటలు పండాయని నొక్కిచెప్పారు. ధాన్యం కొనుగోలు కోసం రూ.25 వేల కోట్లు రైతులకు కేటాయిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.



# మాగంటి సునీతకు బీఫామ్ అందించిన కేసీఆర్

**హైదరాబాద్,అక్టోబరు 14:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో బీఆర్‌ఎస్ అభ్యర్థిగా బరిలో దిగిన మాగంటి సునీతా గోపీనాథ్ కు పార్టీ అధినేత కేసీఆర్ బీ ఫామ్ అందజేశారు. అదేవిధంగా ఎన్నికల ఖర్చు నిమిత్తం పార్టీ తరఫున రూ.40 లక్షల చెక్కును కూడా అందించారు. ఈ సందర్భంగా మాగంటి సునీతా గోపినాథ్ వెంట ఆమె కూతుళ్లు, కుమారుడు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు తదితరలు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక జరుగుతున్నది. ఈ సందర్భంగా కెసిఆర్ వారిని ఆశీర్వదించారు.

# బీఆర్‌ఎస్‌లోకి పలువురు చేరిక

### కండువా కప్పి ఆహ్వానించిన కెటిఆర్

**హైదరాబాద్, అక్టోబరు 14:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో బీఆర్‌ఎస్‌లోకి చేరికలు ఊపందుకున్నాయి. నియోజకవర్గంలో ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారు. మంగళవారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అలీ మస్కతి, టీడీపీ సీనియర్ మహిళా నేత షకీలా రెడ్డి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో పనిచేయాలనే లక్ష్యంతోనే పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. మస్కతి, షకీలారెడ్డి చేరికతో నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతమవుతుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ చేరికల సందర్భంగా కేటీఆర్‌తో మాజీ మంత్రులు మల్లారెడ్డి, కొప్పుల ఈశ్వర్, పార్టీ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, రాజీవ్ సాగర్, తుంగబాలు తదితరులు ఉన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు లంచం డిమాండ్

### ఎసిబికి చిక్కిన విద్యుత్ లైన్‌మెన్

**నాగర్‌కర్నూల్, అక్టోబరు 14:** నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ అవినీతి అధికారి ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. జిల్లాలోని వంగూర్ మండలం మాచినోనిపల్లి గ్రామం టీజీఎస్‌పీడీసీఎల్‌కు చెందిన లైన్‌మెన్ తోట నాగేంద్ర మంగళవారం రూ.15 వేలు లంచం తీసుకుంటూ చిక్కాడు. వ్యవసాయానికి సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం రైతులు లైన్‌మెన్‌ను సంప్రదించగా లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధిత రైతు మహబూబ్‌నగర్ పరిదిలోని ఏసీబీని ఆశ్రయించగా మంగళవారం అధికారులు పట్టుకున్నారు. అవినీతికి పాల్పడ్డ లైన్‌మెన్‌పై కేసు నమోదు చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని అధికారులు వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అవినీతికి పాల్పడే వారి సమాచారాన్ని ఏసీబీ టోల్ ఫ్రీ 1064 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. వాట్సప్ నంబర్ 9440446106కు తెలంగాణ ఏసీబీ ఫేస్‌బుక్, ట్విట్టర్ ద్వారా గాని ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు.

# జూబ్లీహిల్స్‌లో బీఆర్‌ఎస్‌కు గుణపాఠం తప్పదు

### మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరిక

**హైదరాబాద్, అక్టోబర్ 14:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో భారత రాష్ట్ర సమితి గూబ గుయ్యిమనేట్లు ఓటర్లు తీర్పు ఇవ్వబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ ఉప ఎన్నికలో ఆ పార్టీ చిరునామా గల్లంతవుతుందని జోస్యం చెప్పారు. పదేళ్లలో ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్‌లో ఏం అభివృద్ధి జరిగిందో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఓడగొట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బుద్ధి చెప్పారు. జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్ల నమోదుకు భారత రాష్ట్ర సమితి, భాజపాలదే బాధ్యతని అన్నారు. మాగంటి సునీతతో కన్నీరు పెట్టిస్తూ.. గులాబీ పార్టీ ఓట్లు దండుకోవాలని చూస్తోందని పొన్నం విమర్శించారు. ఈ ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ గట్టి బుద్ధి చెప్పబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. గత పదేళ్లుగా ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి పరంగా ఏ మాత్రం ముందుకు సాగలేదని, ఇప్పుడు ప్రజలే ఆ విఫలతకు తీర్పు ఇవ్వబోతున్నారని అన్నారు. పదేళ్ల పాలనలో అభివృద్ధి పేరుతో ఒక్క రోడ్డు సరిచేయలేని బీఆర్‌ఎస్ నేతలు ఇప్పుడు ఓట్ల కోసం నటన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే ఆ పార్టీకి గట్టి షాక్ ఇచ్చారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్, బీజేపీ రెండు పార్టీలకూ ప్రజలు సరైన పాఠం చెప్పబోతున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈసారి ఓటర్లు మోసపోవడం లేదని తీవ్ర విమర్శలు గుప్పించారు.



15-10-25 Samayam_Layout 1 10/15/2025 1:21 AM Page 4



**సంపాదకీయం**




# మమతా బెనర్జీ బాధ్యతారాహిత్యం

సమాజంలో రాక్షస ప్రవృత్తి పెరుగుతోంది. అత్యాచారాలు, హత్యలు, హత్యాకాండలు పెచ్చుమీరడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా వరుస ఘటనలు తీవ్రమైనవిగా పరిగణించాలి. ప్రభుత్వాలు ఈ తరహా నేరాలపై అధ్యయనం చేయాలి. కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలి. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఎపి, తెలంగాణ ఇలా అనేక రాష్ట్రాల్లో సభ్యసమాజం తలదించుకునేలా ఘటనలు జరుగుతున్నాయి. చివరకు చిన్నారి బాలలపైనా మూర్ఖులు లైంగికదాడులకు పాల్పడడం దారుణం. హైదరాబాద్‌లో, ఉమ్మడి వరంగల్ జిల్లాలో బాలలపై ఉపాధ్యాయులే లైంగిక దాడికి తెగించడం దుర్మార్గపు చర్య. ఇలాంటి వారిని బహిరంగం గానే ఉరితీయాలి. ఇకపోతే మళ్లీ అక్కడక్కడా పరువు హత్యలు సాగుతున్నాయి. కులాలు, మతాలు కలవక పోవడంతో ప్రేమ పెళ్లిళ్లకు అడ్డుపడుతున్నారు. ఇలా సమాజంలో భయం లేకపోవడం వల్ల, చట్టాల్లో లొసుగుల వల్ల ప్రజల్లో రాక్షసత్వం పెరిగిపోతోంది. అత్యాచారాలు సులవుగా చేసేస్తున్నారు. దొంగతనాలు, హత్యలకు కొదువే లేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే బెంగాల్ సిఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు బాధ్యతా రహితంగా ఉన్నాయి. అత్యాచార ఘటనపై స్పందిస్తూ..అర్ధరాత్రి ఆ అమ్మాయి ఒంటరిగా ఎందుకు బయటకు వచ్చిందని పెడసరంగా ప్రశ్నించారు. ఒక సిఎంగా ఉన్న మమత మహిళ అయినా ఇలాంటి విషయాల్లో కనీస ఇంగితం లేకుండా మాట్లాడారు. కొన్నేళ్లుగా మహిళలపై నేరాల్లో బెంగాల్, కోల్‌కతా ముందువరసలో ఉంటున్నాయని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో వార్షిక నివేదికలు ఘోషిస్తున్నాయి. దుర్గాపూర్ అత్యాచార దుర్ఘటనను ఖండిస్తూ మహిళలు, విద్యార్థులు, డాక్టర్స్ సంఘాలు, ఆరోగ్య కార్యకర్తల నుంచి రెండు రోజులుగా ఆందోళనలు పెల్లుబకగా, బాధ్యత కలిగిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమత స్పందన బాధితు రాలిని, కుటుంబ సభ్యులను, యావత్ మహిళాలోకాన్ని కించపరిచింది. రాత్రిపూట క్యాంపస్ నుంచి బయటికి ఎందుకు వెళ్లింది, ఆ సమయంలో ఏం పని, అని సిఎం అసహనం చెందారు. ఏ సమయంలోనైనా బయటికి వెళ్లడం ప్రాథమిక హక్కు అయినప్పటికీ స్త్రీలు రాత్రుళ్లు రోడ్లపైకి రాకూడదని విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క మహిళ ఇంటి ముందు పోలీసులను కాపలాగా పెట్టలేమంటూ మహిళా భద్రతపై చేతులెత్తేశారు. పశ్చిమ బెంగాల్ దుర్గాపూర్‌లో ఐక్యూ ప్రైవేటు మెడికల్ కాలేజీ విద్యార్థినిపై కాలేజీ క్యాంపస్ పరిసరాల్లో జరిగిన సామూహిక అత్యాచారం బెంగాల్‌లో మహిళా భద్రతా వైఫల్యాన్ని మరొకసారి బట్టబయలు చేసింది. ఒరిస్సాకు చెందిన విద్యార్థిని వైద్య విద్యనభ్యసించేందుకు ఆ కాలేజీలో చేరగా ఈ ఘోరం చోటు చేసుకుంది. శుక్రవారం రాత్రి తన స్నేహితునితో కలిసి డిన్నర్‌కు క్యాంపస్ వెలుపలికి వెళ్లగా విద్యార్థినిని మృగాళ్లు అటకాయించి చేతిలోని ఫోన్‌ను లాక్కొని దగ్గరలోని దట్టమైన చెట్లలోకి బలవంతంగా లాక్కెళ్లి అఘాయిత్యానికి ఒడిగట్టారు. విషయం బయటికి చెబితే తీవ్రమైన పర్యవసానాలు ఉంటాయని దుండగులు బాధితురాలిని భయపెట్టారు. ఫోన్‌ను తిరిగి ఇచ్చేందుకు డబ్బులు డిమాండ్ చేశారు. ప్రస్తుతం బాధితురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. కాగా విద్యార్థినిని డిన్నర్‌కు బయటికి తీసుకెళ్లిన యువకుడు మధ్యలోనే పరారయ్యాడని అంటున్నారు. అందుకే అతనిపైనా అనుమానాలు కలుగుతున్నాయి. అత్యాచారంలో ఈ ఫ్రెండ్ పాత్ర తెలియాలంటే పోలీస్ దర్యాప్తు ముమ్మరంగా జరగాలి. బాధితురాలికి న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని దుర్గాపూర్, కోల్‌కతా, బెంగాల్ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. జాతీయ మహిళా కమిషన్ బెంగాల్‌లో మహిళలకు సరైన భద్రత కల్పించాలని మమత ప్రభుత్వాన్ని ఆదేశించింది. నిరుడు ఆగస్టులో ఆర్‌జి కర్ ఆస్పత్రిలో రాత్రిపూట వైద్య విధుల్లో ఉన్న లేడీ ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఉదంతం సంచలనమైంది. ఆందోళనలతో బెంగాల్ రాష్ట్రం అట్టుడికింది. అయినా బెంగాల్లో మమతా బెనర్జీ పాలనతీరు మారలేదు. మహిళలకు రక్షణ కల్పించడం లేదు. అంటే మృగాళ్లకు భయం కలగడం లేదు. దీనికితోడు మమత చేసిన వ్యాఖ్యలు మృగాళ్లకు ఊతమిచ్చేలా ఉన్నాయి. ఏం మాట్లాడాలో కూడా తెలియని బాధ్యతారహిత నాయకులు ఉండడం సిగ్గుచేటు. ఆర్‌జికర్ ఆస్పత్రి వ్యవహారంలో అంతా మాయ జరిగింది. అసలు నిందితులను వదిలేసి ఓ అమాయకుడిని అందులో ఇరికించేశారు. ఈ ఘటనపై దేశ వ్యాప్తంగానూ నిరసనలు మిన్నంటాయి. ఈ కేసులో సివిక్ పోలీస్ వలంటీర్ సంజరు రారుకి జీవిత ఖైదు పడింది. అసలు నిందితులను వదిలేశారని నేటికీ బాధితురాలి కుటుంబం పోరాడుతూనే ఉంది. ఆర్‌జి కర్ ఘోరాన్ని మరవకముందే దుర్గాపూర్ దారుణం సంభవించింది. ఈ ఏడాది జులైలో దక్షిణ కలకత్తా లా కాలేజీ విద్యార్థినిపై అత్యాచారం జరిగింది. రాష్ట్ర రాజధాని కోల్‌కతాలో కాలేజీ క్యాంపస్‌లలో విద్యార్థినులపై జరుగుతున్న వరుస అత్యాచారాలు విద్యా సంస్థలు, వాటి పరిసరాల్లో భద్రతా చర్యలపై డొల్ల తనాన్ని ప్రశ్నిస్తున్నాయి. పటిష్టమైన భద్రత, నిఘా, అప్రమత్తపు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. బిజెపిని విమర్శిస్తున్న మమతా బెనర్జీ తన ఏలుబడిలో బెంగాల్లో వరుస ఘటనలు జరుగుతున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. అత్యాచారం వంటి దారుణాలు జరిగినప్పుడు ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులు బాధ్యతగా ఉండాలి. బాధజతులకు న్యాయం జరుగుతుందన్న ఆత్మవిశ్వాసం వారిలో కలిగించాలి. నిందితులను కఠినంగా శిక్షించాలాలి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కానీకుండా హెచ్చరికలు చేయాలి. మహిళలలో భయం పోగొట్టి భరోసా నింపాలి. ఇటువంటి స్పందనను ఒక మహిళా ముఖ్యమంత్రి నుంచి మహిళలు, ప్రజలు ఆశిస్తారు. కానీ మమత అందుకు విరుద్ధంగా ప్రవర్తించడం తగనిపని.

# పూరన్ ఆత్మహత్యపై సత్వర దర్యాప్తు

- ఉన్నతస్థాయిలో కూడా దళితులకు స్వేచ్ఛ కరవు
- పూరన్ కుటుంబ సభ్యులకు రాహుల్ పరామర్శ



**చండీఘడ్, అక్టోబర్ 14:** హరియాణాలోని సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారణమైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పూరన్ కుమార్ కుటుంబాన్ని కలిశారు. ఈ సందర్భంగా పూరన్‌కు నివాళులర్పించిన ఆయన.. బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు. అనంతరం రాహుల్ విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వాధికారిపై ఇలాంటి వివక్ష చోటుచేసుకోవడం విషాదకరమన్నారు. ఈ కేసుకు సంబంధించి స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా విచారణ జరుపుతామని స్వయంగా హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ హామీ ఇచ్చారన్నారు. కానీ, రోజులు గడుస్తున్నా.. అది నెరవేరటం లేదని విమర్శించారు. తండ్రిని పోగొట్టుకున్న పూరన్‌కుమార్ ఇద్దరు పిల్లలు చాలా ఒత్తిడిలో ఉన్నారన్నారు. పూరన్ కుమార్ కెరీర్‌ను, ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఇతర అధికారులు సంవత్సరాలుగా వివక్ష కొనసాగిం చారని స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఇది కేవలం ఒక దళిత కుటుంబానికి సంబంధించినది కాదని, దేశంలోని కోట్లాది మంది దళితులకు సంబంధించినదని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఐపీఎస్ అధికారిపై జరిగిన వివక్ష దళితులుగా ఎంత విజయం సాధించినా.. అణచివేత తప్పదనే తప్పుడు సందేశం వారికి వెళ్లేలా చేస్తుందన్నారు. పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ, సీఎంలను డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంపై ఉన్న ఒత్తిడిని తొలగించాలన్నారు. ఇక, ఈ కేసుకు సంబంధించి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం సెలవుపై పంపించిన సంగతి తెలిసిందే. బ్యూరోక్రసీ, పోలీస్ వ్యవస్థలో కుల వివక్ష ఉందనే ఆరోపణలు మరోసారి తెరపైకి వచ్చాయి. ఆయన ఆత్మహత్యపై తక్షణం స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా దర్యాప్తు జరపాలని, ఇందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ఐపీఎస్ అధికారి కుటుంబానికి సంబంధించినదని కాదని, కోట్లాది దళితుల ఆత్మ గౌరవానికి సంబంధించినదని అన్నారు. పూరన్ కుమార్ అక్టోబర్ 7న రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎనిమిది పేజీల సూసైడ్ నోట్‌లో హర్యానా డీజీపీ శత్రుజీత్ కపూర్, రోహ్తక్ ఎస్పీ నరేంద్ర బిజర్నియాతో సహా పలువురు పేర్లు ఆయన ప్రస్తావించారు. కుల వివక్ష, మానసిక వేధింపులు, పబ్లిక్‌లో అవమానించడం వంటి చర్యలకు వీరు పాల్పడ్డారని ఆరోపించారు.

# హర్యానా కొత్త డీజీపీగా ఓం ప్రకాశ్ సింగ్

## తాత్కాలిక బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వం

**చండీఘడ్, అక్టోబర్ 14:** హర్యానా కొత్త డీజీపీగా ఓం ప్రకాశ్ సింగ్‌ను ఆ రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా నియమించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉన్నతాధికారులు కుల వివక్ష, అవమానాలు, వేధింపులు తట్టుకో లేక హర్యానా కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఆయన.. తన సూసైడ్ నోట్‌లో హర్యానా డీజీపీ శత్రుజీత్ కపూర్, రోహ్తక్ ఎస్పీ బిజార్ణియా సహా 8 మంది సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు రాశారు. వారి వేధింపులే తన ఈ ఆత్మహత్యకు కారణమంటూ ఆయన రాసిన లేఖలో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాల నుంచే కాకుండా.. పూరన్ కుమార్ కుటుంబం నుంచి తీవ్ర ఒత్తిడి పెరిగింది. దాంతో రోహ్తక్ ఎస్పీ బిజార్ణియాపై ప్రభుత్వం ఇప్పటికే బదిలీ వేటు వేసింది. అలాగే డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను సెలవుపై ప్రభుత్వం పంపించింది. దీంతో కొత్త డీజీపీగా తాత్కాలిక నియామకం అనివార్యమైంది. మరో వైపు అక్టోబర్ 7వ తేదీన ఆత్మహత్య చేసుకున్న పూరన్ కుమార్ కుటుంబం.. తమకు న్యాయం చేయాలంటూ దేశ రాజధాని న్యూఢిల్లీలోని ప్రముఖ రాజకీయ పార్టీల అధినేతలతో వరుస భేటీ అవుతుంది. ఉన్నతాధికారులను కఠినంగా శిక్షించాలని ఆ కుటుంబం కోరుతుంది.

# హర్యానాలో మరో పోలీస్ అధికారి ఆత్మహత్య

## చనిపోయిన పూరన్ కారణమంటూ సూసైడ్ లేఖ



**చండీఘడ్, అక్టోబర్14:** హరియాణాలో ఇటీవల సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ బలవన్మరణానికి పాల్పడటం తీవ్ర కలకలం సృష్టించిన సంగతి మరవక ముందే.. తాజాగా మరో పోలీసు అధికారి తనను తాను తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడటం చర్చనీయాంశంగా మారింది. పూరన్‌ను లక్ష్యంగా చేసుకుని ఆ అధికారి తన సూసైడ్ నోట్‌లో ఆరోపణలు చేసినట్లు వార్తలు వచ్చాయి. ఏఎస్సై సందీప్‌కుమార్ రోహ్తక్ సైబర్ సెల్‌లో విధులు నిర్వహిస్తున్నారు. పూరన్ కుమార్‌పై ఉన్న ఓ అవినీతి కేసును ఆయన దర్యాప్తు చేస్తున్నారు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ పూరన్ కుమార్‌పై తన సూసైడ్ నోట్‌లో ఆరోపణలు చేశారు. నిజాలు వెలుగులోకి రావడం కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తున్నట్లు రాశారు. పూరన్ కుమార్ ఇటీవల చండీగఢ్‌లోని తన నివాసంలో రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుల వివక్ష, వేధింపులు, అవమానాలతోనే బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు ఆయన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారు. ఇందులో ఎనిమిది మంది అధికారుల పేర్లను చేర్చారు. ఈ కేసుకు సంబంధించి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం సెలవుపై పంపించింది. రోహ్తక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాను బదిలీ చేసింది. ఈ క్రమంలో తాజాగా ఓ ఎఎస్సై ఆత్మహత్య చేసుకోవడం, అందుకు పూరన్ కారణమంటూ పేర్కొనడం కలకలం రేపుతోంది.

# దుర్గాపూర్ అత్యాచార ఘటన

## ముగ్గురు నిందితులతో పాటు, సహకరించిన వ్యక్తి అరెస్ట్

## నిందితుడి సోదరి ఇచ్చిన సమాచారంతో అరెస్ట్



**కోల్‌కతా, అక్టోబర్ 14:** బెం గాల్‌లో తీవ్ర కలకలం రేపిన ఒడిశాకు చెందిన ఓ వైద్య విద్యార్థినిపై సామూహిక అ త్యాచార ఘటన కేసులో అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు నిందితులతో పాటు వారికి సహకరించిన మరో యువకుడిని పోలీసులు అదు పులోకి తీసుకున్నారు. వారు పారిపోయేందుకు సహకరించిన మరో యువకుడిని మంగళవారం అరెస్టు చేసినట్టు పేర్కొన్నారు. నిందితుడి సోదరి ఇచ్చిన సమాచారంతోనే పరారీలో ఉన్న అతడిని గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. ఐదో నిందితుడు సఫీక్ దుర్గాపూర్‌లోని అందాల్ వంతెన కింద దాక్కున్నట్లు అతడి సోదరి రోజినా తమకు సమాచారం ఇవ్వడంతో అతడిని పట్టుకున్నట్లు తెలిపారు. తన సోదరుడు చేసిన తప్పునకు తగిన శిక్ష అనుభవించాలనే ఉద్దేశంతోనే పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు రోజినా మీడియాకు తెలిపింది. అత్యాచార ఘటనపై బాధితురాలు మాట్లాడుతూ భయానక క్షణాలను గుర్తు చేసుకుంది. శుక్రవారం రాత్రి తన స్నేహితుడితో కలిసి బయటకు వెళ్లినప్పుడు పలువురు దుండగులు తమను వెంబడించినట్లు తెలిపింది. వెంటనే తాము అడవి వైపు పరిగెత్తుతున్న సమయంలో తన స్నేహితుడు మరో వైపునకు వెళ్లగా..నిందితులు తనను బలవంతంగా అటవీప్రాంతంలోకి లాక్కెళ్లినట్లు పేర్కొంది. ఫోన్‌ను లాక్కొని తన స్నేహితుడికి కాల్ చేయాలని బెదిరించారని.. అతడు రాకపోవడంతో తనపై దారుణానికి పాల్పడ్డారని వెల్లడించింది. తాను ప్రతిఘటించడానికి ప్రయత్నిస్తుండగా..అరిస్తే మరికొంతమందిని పిలుస్తామని నిందితులు బెదిరించారంటూ ఆవేదన వ్యక్తం చేసింది. బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ ఘటనలో ఐదుగురు నిందితులను కస్టడీలోకి తీసుకొని..విచారిస్తున్నట్లు వెల్లడించారు. నిందితులను ఘటనా స్థలానికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.

# తప్పిపోయిన పిల్లల కోసం నోడల్ అధికారులు

## కేంద్రానికి సుప్రీం ధర్మాసనం ఆదేశం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14:** తప్పిపోయిన పిల్లల కేసుల విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మిస్సింగ్ కేసుల పర్యవేక్షణకు ప్రతి రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నోడల్ అధికారులను నియమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాష్ట్రాల్లో పిల్లల మిస్సింగ్, అక్రమ రవాణాపై 'గురియా స్వయం సేవి సంస్థాన్' అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం ఈమేరకు ఆదేశాలిచ్చింది. తప్పిపోయిన పిల్లల కేసులను పర్యవేక్షించడానికి నియమించిన నోడల్ అధికారుల వివరాలను ఆన్‌లైన్ సహా అన్ని మాధ్యమాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఇందుకోసం ఒక పోర్టల్ రూపొందించి.. దానిలో అన్ని వివరాలు పొందుపరచాలని ఆదేశించింది. పోర్టల్‌లో అదృశ్యమైన పిల్లల గురించి ఫిర్యాదు అందిన వెంటనే నోడల్ అధికారులు చర్యలు తీసుకోవడానికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొంది. పోర్టల్‌లో వచ్చే ఫిర్యాదుల ఆధారంగా పిల్లలను కిడ్నాప్ చేసే నేరస్థులపై కేసులు నమోదు చేసి..తగిన చర్యలు తీసుకోవచ్చని సూచించింది.




# విశాఖలో గూగుల్ సెంటర్

## వికసిత భారత్ లక్ష్యాలకు తార్కాణం

## సుందర్ పిచాయ్‌కు మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ, అక్టోబర్14:** విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ సెంటర్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య జరిగిన చారిత్రక ఒప్పందంపై మోదీతో ఆ సంస్థ సీఈఓ సుందర్ పిచాయ్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ పిచాయ్ చేసిన పోస్ట్‌కు ప్రధాని బదులిచ్చారు. గిగా సెంటర్ ఏర్పాటు వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది. ఈ ఏఐ హబ్ బలమైన శక్తిగా పనిచేస్తుంది. దీనిద్వారా ప్రజలందరికీ కృత్రిమ మేధ అందుబాటులోకి రానుంది. మన డిజిటల్ ఎకానమీకి మరింత ఊపునిస్తుంది. గ్లోబల్ టెక్నాలజీ లీడర్‌గా భారత స్థానం మరింత సుస్థిరమవుతుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తంచేశారు. దీనికి ముందు పిచాయ్ స్పందిస్తూ.. విశాఖపట్నంలో గూగుల్ తొలి ఏఐ హబ్‌కు సంబంధించిన ప్రణాళికలను పంచుకునేందుకు ప్రధానితో మాట్లాడానని, ఈ ఏఐ హబ్ ఓ కీలక మైలురాయిగా నిలవనుందని అన్నారు. ఇదొక చిరస్మరణీయమైన రోజు. విశాఖలో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ క్యాంపస్ నిర్మాణం కోసం గూగుల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం, ఏఐ విప్లవంలో భాగం కావడం గర్వంగా ఉంది. ఈ పెట్టుబడులు హెల్త్‌కేర్, వ్యవసాయం, లాజిస్టిక్స్, ఫైనాన్స్ వంటి రంగాల్లో వేగవంతమైన ఏఐ ఆధారిత పరిష్కారాల కోసం తగిన వ్యవస్థను సృష్టిస్తుంది. సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించడంలో తగిన తోడ్పాటు లభిస్తుందని గౌతమ్ అదానీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. దిల్లీ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య మంగళవారం ఈ ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ, కమ్యూనికేషన్ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ రానున్న ఐదేళ్లలో సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. భారత్‌లో ఈ కంపెనీకి ఇదే అతిపెద్ద పెట్టుబడి కావడం విశేషం.

15-10-25 Samayam_Layout 1 10/15/2025 1:21 AM Page 5



# విశాఖలో గూగుల్ అడుగు

మొదటి పేజీ తరువాయి

సీతారామన్, ఐటీ, కమ్యూనికేషన్ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే, గూగుల్ క్లౌడ్ ఆసియా ఫసిఫిక్ విభాగం అధ్యక్షుడు కరణ్ బజ్వాలు పాల్గొన్నారు. వైజాగ్‌ను ఏఐ సిటీగా మార్చేందుకు పునాది వేసే ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ సుమారు 15 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. ఆసియాలో ఆ సంస్థ ఏర్పాటు చేస్తున్న అతి పెద్ద ప్రాజెక్టు ఇదే. ఈ ప్రాజెక్టు ద్వారా 2028–32 మధ్య రాష్ట్ర స్థూల ఉత్పత్తికి ఏటా రూ.10,518 కోట్లు సమకూరుతుందని, 1,88,220 ఉద్యోగాల కల్పనకు అవకాశం ఏర్పడుతుందని అంచనా. గూగుల్ క్లౌడ్ ఆధారిత కార్యక్రమాల ద్వారా ఏటా రూ.9,553 కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.47,720 కోట్ల ఉత్పాదకత జరుగుతుందని అంచనా వేస్తున్నారు.



### ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్
### ఇప్పుడు విశాఖకు గూగుల్ డేటా సెంటర్
### సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి
### ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు

ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖలో అడుగుపెడుతోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని అభివృద్ధి చేశామని.. ప్రస్తుతం విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై దిల్లీలో ఆ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం సందర్భంగా 'భారత్ ఏఐ శక్తి' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చాం. ప్రస్తుతం విశాఖకు గూగుల్‌ను తీసుకొస్తున్నాం. సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. డిజిటల్ కనెక్టివిటీ, డేటా సెంటర్, ఏఐ, రియల్‌టైమ్ డేటా కలెక్షన్లు ముఖ్యమైనవి. సాంకేతికను అందిపుచ్చుకోవడంలో ఏపీ ముందుంటుంది. 2047 నాటికి వికసిత్ భారత్ మనందరి లక్ష్యం. హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ నినాదం తీసుకొచ్చాం. ఐదేళ్లలో గూగుల్ 15 బిలియన్ డాలర్లు ఖర్చు పెడతామనడం సంతోషదాయకం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరించారు. ప్రధానితో పాటు కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలు తెలిపారు. గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడంలో లోకేశ్ ప్రధాన పాత్ర పోషించారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణం, ఐటీ రంగాన్ని ప్రోత్సహించా. ఐటీతో చాలా కాలంగా అనుసంధానమై ఉన్నా. రియల్‌టైమ్ డేటా, హిస్టారికల్ డేటా సాయంతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం కలుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో భారత్ ప్రత్యేకం. వన్ ఫ్యామిలీ–వన్ ఎంటర్‌ప్రెన్యూర్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తాం. ప్రతి కుటుంబానికి ఏఐని దగ్గరచేసేలా ప్రయత్నిస్తాం అని చంద్రబాబు అన్నారు. ముఖ్యంగా ప్రధాని మోదీ మద్దతుతో ఇది సాధ్యం అయ్యిందన్నారు. తాను చూసిన ప్రధాన మంత్రులలో మోదీ ప్రత్యేకమన్నారు. విజినరీ, ఆలోచన తీరు, నిర్ణయాలు తీసుకోవడంలో ఆయనను ఎవరూ అందుకోలేరని కొనియాడారు. ప్రధాని సారథ్యంలో 2047 కంటే ముందుగానే భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ , కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ సహకారం అందించారన్నారు. విశాఖపట్నానికి గూగుల్ రావడంతో విప్లవాత్మక మార్పులు వస్తాయని తెలిపారు. గూగుల్ డాటా సెంటర్‌కు అన్ని విధాల ఏపీ ప్రభుత్వం సహకరిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఐటీ రంగంలో అనేక మార్పులు వస్తాయని... పలు కంపెనీలు గూగుల్ బాటలో పయనించే అవకాశం ఉందన్నారు. నైతిక విలువలతో కూడిన ఏఐ టెక్నాలజీ అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కొత్త ఆవిష్కరణలు అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందంజలో ఉందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయని చెప్పారు. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందుందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను 2047నాటికి సగర్వంగా నిలబెట్టాలన్న కల సాకారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతికత ప్రపంచాన్నే మార్చేస్తోందని మరో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పారు. నైపుణ్యం ఉన్న యువతకు మరిన్ని అవకాశాలు రాబోతున్నాయన్నారు.



# భారత్‌లో ఇదే గూగుల్ అతిపెద్ద పెట్టుబడి

### వికసిత భారత్ లక్ష్యాలకు తార్కాణం
### సుందర్ పిచాయ్‌కు మోడీ అభినందనలు





**న్యూఢిల్లీ :** విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ సెంటర్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య జరిగిన చారిత్రక ఒప్పందంపై మోదీతో ఆ సంస్థ సీఈఓ సుందర్ పిచాయ్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ పిచాయ్ చేసిన పోస్ట్‌కు ప్రధాని బదులిచ్చారు. గిగా సెంటర్ ఏర్పాటు వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది. ఈ ఏఐ హబ్ బలమైన శక్తిగా పనిచేస్తుంది. దీనిద్వారా ప్రజలందరికీ కృత్రిమ మేధ అందుబాటులోకి రానుంది. మన డిజిటల్ ఎకానమీకి మరింత ఊపునిస్తుంది. గ్లోబల్ టెక్నాలజీ లీడర్‌గా భారత స్థానం మరింత సుస్థిరమవుతుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తంచేశారు. దీనికి ముందు పిచాయ్ స్పందిస్తూ.. విశాఖపట్నంలో గూగుల్ తొలి ఏఐ హబ్‌కు సంబంధించిన ప్రణాళికలను పంచు కునేందుకు ప్రధానితో మాట్లాడానని, ఈ ఏఐ హబ్ ఓ కీలక మైలురాయిగా నిలవనుందని అన్నారు. ఇదొక చిరస్మరణీయమైన రోజు. విశాఖలో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ క్యాంపస్ నిర్మాణం కోసం గూగుల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం, ఏఐ విప్లవంలో భాగం కావడం గర్వంగా ఉంది. ఈ పెట్టుబడులు హెల్త్‌కేర్, వ్యవసాయం, లాజిస్టిక్స్, ఫైనాన్స్ వంటి రంగాల్లో వేగవంతమైన ఏఐ ఆధారిత పరిష్కారాల కోసం తగిన వ్యవస్థను సృష్టిస్తుంది. సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించడంలో తగిన తోడ్పాటు లభిస్తుందని గౌతమ్ అదానీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. దిల్లీ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య మంగళవారం ఈ ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ, కమ్యూనికేషన్ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ రానున్న ఐదేళ్లలో సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. భారత్‌లో ఈ కంపెనీకి ఇదే అతిపెద్ద పెట్టుబడి కావడం విశేషం.

# గూగుల్ రాకతో పెరిగిన ఏపీ ప్రతిష్ట

### చంద్రబాబు నాయకత్వ పటిమే ఇందుకు కారణం
### రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్



**కర్నూలు :** విశాఖపట్నానికి గూగుల్ ఏఐ హబ్ రావడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచుతుందని ఏపీ రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖపట్నానికి రావడం నవ్యాంధ్రప్రదేశ్‌కు శుభపరిణామమని అభివర్ణించారు. మంగళవారం కర్నూలు జిల్లాలో మంత్రి అనగాని సత్యప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలని తీసుకువచ్చి హైదరాబాద్‌ని అభివృద్ధి చేశారని.. ఇవాళ విశాఖకు గూగుల్‌ని తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రాన్ని మార్చుతున్నారని ప్రశంసించారు. పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం, సమర్థవంతమైన నాయకత్వం ఉండటంతో ఏపీకి గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ రాత్రింబవళ్లు కష్టపడుతూ వివిధ కంపెనీల ప్రతినిధులతో గంటల కొద్దీ చర్చలు జరిపి ఏపీకి పరిశ్రమలను తీసుకొస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 16 నెలల్లో ఏపీకి రూ.11.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 9.5 లక్షల ఉద్యోగావకాశాలు వచ్చాయని వెల్లడించారు. గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందుతాయని తెలిపారు. సిటీ ఆఫ్ డెస్టినీగా ఉన్న విశాఖ నగరం.. నేడు ఏఐ, డిజిటల్ సిటీకి రాజధానిగా మారతుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# దేశంలో మొదటి ఏఐ సిటీగా విశాఖ

మొదటి పేజీ తరువాయి



ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఇక, విశాఖకు గూగుల్ డేటా సెంటర్‌పై ఎక్స్‌లో పవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు .. గూగుల్ 15 బిలియన్ డాలర్లతో ఏఐ డేటా సెంటర్‌తో విశాఖకు ప్రపంచ స్థాయి గుర్తింపు పొందుతుందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వం ప్రధాన ప్రేరణగా పేర్కొన్నారు పవన్ కల్యాణ్.. విశాఖలో ఏఐ డేటా సెంటర్ సాధన సీఎం చంద్రబాబు నాలుగు దశాబ్దాల విజనరీ లీడర్‌షిప్‌కు నిదర్శనంగా అభివర్ణించిన ఆయన.. ఏఐ టెక్నాలజీతో ప్రతి పౌరుడి జీవన ప్రమాణాలు

మెరుగుపరచాలన్న లక్ష్యం.. ప్రభుత్వం మాత్రమే కాదు, ఈ కొత్త ప్రగతి యుగానికి అందరం అవసరం అన్నారు. యువత కొత్త ఆవిష్కరణలు చేయాలి, విద్యావేత్తలు పరిశోధనలో ముందుండాలి.. పౌరులు చురుకుగా పాలుపంచుకోవాలి, పరిశ్రమలు విస్తరణకు ముందుకు రావాలి. భవిష్యత్ భారత నిర్మాణంలో విశాఖ కీలక కేంద్రంగా అవతరించనుంది.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ చారిత్రాత్మక భాగస్వామ్యం అవుతుంది.. 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి వస్తుందన్నారు. ఈ ప్రాజెక్టుతో ఆంధప్రదేశ్, దేశం డిజిటల్ రంగంలో కొత్త దిశగా అడుగుపెట్టనుంది అన్నారు పవన్ కల్యాణ్.. వేలాది ఉద్యోగావకాశాలు సృష్టించబోతున్న డేటా సెంటర్ ప్రాజెక్ట్ ఇది.. యువతకు ఆధునిక టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్కిల్స్‌లో కొత్త అవకాశాలు వస్తాయి.. డిజిటల్ యుగంలో భారత స్థాయిని గ్లోబల్ లీడర్‌గా బలోపేతం చేసే ప్రాజెక్ట్ ఇది.. దీనిని సహకారం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, మంత్రి నారా లోకేష్, గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

# కాకినాడ సెజ్ నుంచి రైతులకు భూముల అప్పగింత

### 2,180 ఎకరాలు తిరిగి రైతుల పేరిట రిజర్వేషన్
### డిప్యూటీ సీఎం పవన్ చొరవతో సాకారం

**అమరావతి :** కాకినాడ సెజ్ నుంచి రైతులకు భూముల అప్పగింత కొలిక్కి వచ్చింది. 2,180 ఎకరాలు తిరిగి రైతుల పేరిట రిజర్వేషన్ చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. డిప్యూటి సిఎం పవన్ చొరవతో సాకారం కావడం విశేషం. కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి సెజ్ పరిధిలోని భూములను తిరిగి రైతులకు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిలబెట్టుకున్నారు. సెజ్ పరిధిలోని 2,180 ఎకరాల భూములకు స్టాంప్, రిజిస్ట్రేషన్ డ్యూటీలను మినహాయించి తిరిగి రైతులకు రిజిస్ట్రేషన్ చేసేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పవన్ కల్యాణ్ చొరవ తీసుకొని ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించారు. దీంతో కాకినాడ తీరంలోని తొండంగి, ఉప్పాడ కొత్తపల్లి మండలాల పరిధిలో సుమారు 1,551 మంది రైతులకు మేలు జరుగనుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈ విషయంపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా చర్చించారు. ఈ క్రమంలో రిజిస్ట్రేషన్ రుసుములు, స్టాంప్ డ్యూటీ మినహాయింపునిస్తున్నట్లు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.

# ప్రధాని పర్యటనపై మంత్రి మండిపల్లి సమీక్ష

మొదటి పేజీ తరువాయి

తీసుకున్న జీఎస్టీ నిర్ణయం చరిత్రాత్మకమన్నారు. ఈ నెల 16న కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన నేపథ్యంలో ఆర్టీసీ ఏర్పాట్లపై మంత్రి ఆరా తీశారు. ప్రధాని పర్యటన దృష్ట్యా 3,500 బస్సులు సిద్ధం చేయాలని నిర్ణయించారు. కర్నూలు జిల్లా నన్నూరులో నిర్వహించనున్న సభకోసం 3,070 ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయనున్నారు. శ్రీశైలం పర్యటన కోసం అదనంగా 150 బస్సులు సిద్ధం చేయనున్నారు. పోలీసులు, భద్రతా సిబ్బంది రవాణా కోసం 80 బస్సులు కేటాయించారు.

# కల్తీమద్యం కేసులో ఎవ్వరినీ వదలబోం

### కుట్రదారులు ఎక్కడ దాక్కున్నా పట్టుకుంటాం
### విజయవాడలో మద్యం దుకాణాల్లో మంత్రి ఆకస్మిక తనిఖీలు



**విజయవాడ :** కల్తీ మద్యం అంటూ కుట్రకు తెరలేపిన ఏ ఒక్కరినీ వదలమని మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్ ఇచ్చారు. కుట్రకు పాల్పడ్డ నిందితులు ఎక్కడ దాక్కున్నా పట్టుకొచ్చి శిక్షిస్తామని అన్నారు. శవరాజకీయాల్లో ఆరితేరిన జగన్ కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వంపై కుట్రలు పన్నుతూ వైసీపీ నకిలీ మద్యం అంటూ ప్రజల్ని భయపెట్టాలని చూస్తోందన్నారు. వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాలపై వాస్తవాలు అన్నీ బహిర్గతం చేస్తున్నామని తతెలిపారు. విజయవాడలో మద్యం దుకాణాల్లో మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ అమలును మంత్రి స్వయంగా పరిశీలించారు. యాప్ ఉపయోగాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో జోగి రమేష్.. చంద్రబాబు ఇంటికి వచ్చినందుకే వైసీపీ నేతలు డిపాజిట్లు కోల్పోయి పార్టీ అడ్రెస్ గల్లంతైందన్నారు. మళ్లీ చంద్రబాబు ఇంటికొస్తా అంటున్న జోగిరమేష్ కారుకూతలు కూస్తే తోలు తీస్తామని హెచ్చరించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర పన్నారని జనార్దన్ రావు స్పష్టమైన వాంగ్మూలం ఇచ్చారన్నారు. బందరు పిచ్చోడు పేర్ని నాని రాత్రులు ఆంబోతులా రంకెలు వేసి ఉదయం అదే పోలీసుస్టేషన్‌కు వెళ్లి గడ్డాలు పట్టుకోవటం చూశామన్నారు. ఇప్పటి వరకూ 19వేల మంది యాప్ డౌన్లోడ్ చేసుకున్నారని.. ఎక్సైజ్ విధానాన్ని ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన వ్యవస్థను గాడిలో పెట్టామని.. శాఖాపరంగా ఎవరు తప్పు చేసినా వదిలి పెట్టమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## కోమాండ్ల వెంకట్ రావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు .



**వరంగల్ అక్టోబర్ 14. (సమయం న్యూస్) :** వెలికట్టే గ్రామానికి చెందిన కోమాండ్ల వెంకట్ రావు మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి నివాసానికి వెళ్లి వారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ,జిల్లా, మండల, గ్రామ నాయకులు ఉన్నారు.

## ఆడపడుచు కన్నీరు పట్ల తుమ్మల పొన్నం వ్యాఖ్యా లు సిగ్గుచేటు

- బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా మైనార్టీ అధ్యక్షులు తాజుద్దీన్



**ఖమ్మం, అక్టోబర్ 14 : ( సమయం న్యూస్ )** ఒక ఆడపడుచు కన్నీరు పెట్టుకుంటుంటే సీనియర్ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు , పొన్నం ప్రభాకర్ లు ఆమె కన్నీళ్లను అవహేళన చేస్తూ విమర్శలు చేయడం సిగ్గు చేటు చర్యని బీ ఆర్ ఎస్ ఖమ్మం జిల్లా మైనార్టీ వింగ్ అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్ మంగళవారం ఒక ప్రటనలో దుయ్యబట్టారు. ఒక ఆడ కూతురు కన్నీళ్లను కూడా వాళ్ళు వదిలిపెట్టడం లేదు , గతంలో అధికారం పొంది దోచు కున్న తరహాలో మళ్లీ దోచుకునే ప్రయత్నం లో ఆమె కన్నీరును కూడా వదిలిపెట్టడం లేదని మాట్లాడటం ఒక మంత్రి స్థాయి వ్యక్తికి ఈ విధంగా విమర్శలు చేయడం హుందాగా లేదన్నారు. మరో మంత్రి పొన్నం ప్రభాకర్ మరింత ముందుకు పోయి తన భర్తను గుర్తు చేసుకుంటూ పన్నీరు పెట్టడం పట్ల డ్రామాగా అభివర్ణించడం ఏ విధంగానూ సమర్ధనీయం , సమంజసనీయం కాదన్నారు. సినిమాలో చూసినట్లు అనిపిస్తుందని అనడం .... బి ఆర్ ఎస్ పార్టీకి , అభ్యర్థికి విమర్శించడానికి ఎలాంటి కారణాలు కనిపించకపోవడంతో వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం ప్రారంభించారని ఈ వైఖరి శ్రేయస్కరం కాదన్నారు. గతంలో దోచుకున్న పార్టీలోనే మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు పనిచేసిన విషయాన్ని మర్చిపోయినట్టున్నారని, ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాలో ఎవరెవరు ఎంత దోచుకున్నారు ? తానంతవరకు దోచుకున్నాడు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మృతి చెందగా ఆయన భార్య ను ఇద్దరు సీనియర్ మంత్రులు ఇలాంటి చౌకబారు విమర్శలు చేయడం ముందే తమ ఓటమిని అంగీకరిస్తున్నారని ఎద్దేవ చేశారు .

## నేరాల కట్టడికి సీసి కెమెరాలు దోహదం

- ఒక్కసీసీ కెమెరా వందమందితో సమానం -ఈవో రాజేందర్ రెడ్డి



**దుద్యాల మండలం, అక్టోబర్,14(సమయం న్యూస్) :** దొంగతనాలు, హత్యలు, ఆందోళనలు ఏ అంశమైనా కేసు దర్యాప్తులో సీసీ కెమెరాలు ఎంతో కీలకమని పోలేపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ ఈవో రాజేందర్ రెడ్డి, ఆలయ చైర్మన్ జయ రాములు అన్నారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల్ మండల పరిధిలోని పోలేపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ముందు రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. సీసి కెమెరాలు నేరాల కట్టడికి దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో నర్సిములు, రాములు, వెంకటయ్యగౌడ్, నర్సిములు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## బల్లె వెంకటయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ జడ్పిటిసి మేడిశెట్టి రాములు



**వరంగల్ అక్టోబర్ 14. (సమయం న్యూస్) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కల్లేడ గ్రామానికి చెందిన బల్లే రాజు తండ్రి పోస్ట్మాస్టర్ బల్లె వెంకటయ్య మృతి పట్ల సంతాపం తెలియజేసి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పర్వతగిరి మాజీ జడ్పిటిసి మేడిశెట్టి రాములు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు పర్వతగిరి మాజీ సర్పంచ్ గోనె సంపత్. వార్డ్ మెంబర్స్ కంటేం ఏకాంతం. మరియు తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నివాళులర్పించారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

- జిల్లా యూత్ అధ్యక్షులు దిలీప్ రాజ్...
- కాంగ్రెస్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు..



**వరంగల్ అక్టోబర్ 14. (సమయం న్యూస్) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన యువరైతు మద్దెల శ్రీను అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారనే సమాచారం మేరకు అదే గ్రామానికి చెందిన పోస్టుమాస్టర్ బాల్య రాజు తండ్రి వెంకటయ్య అదే రోజు గుండెపోటుతో మరణించగా ఇరువురి కుటుంబాలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి కుటుంబాలను పరామర్శించి చిత్ర పటాలకు నివాళులు అర్పించారు వారికి ఆర్థిక సహాయం అందిచి మనోధైర్యం తెలిపారు. మద్దెల శ్రీను, బాల్య వెంకటయ్య కుటుంబాలకు అన్ని విధాలుగా ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని తెలిపారు. కల్లెడ గ్రామానికి నావందతు కృషి- చేస్తాను ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించడానికి వచ్చిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు కల్లెడ గ్రామంలో ఉన్న సమస్యలను స్థానికులు వారి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. దానిలో ప్రధానంగా ముఖ్య రహదారి లో ఉన్న పురాతన బ్రిడ్జి శిథిలావస్థలో ఉందని స్థానికులు తెలుపగా వెంటనే అక్కడికి కాలినడకన వెళ్లి సంబంధిత అధికారులను చరవాణీలో సంప్రదించి నూతన బ్రిడ్జి కి సంబంధించిన ప్రణాళికకు అయ్యే ఖర్చులను సిద్ధం చేసే విధంగా మంత్రులను గతంలోని సంప్రదించామని ప్రస్తుతం అయ్యే ప్రణాళికను అందిస్తే అధికారులకు కావాల్సిన ప్రోసిడింగ్లను వెంటనే అందిస్తామని తెలిపారు. కల్లెడ చౌరస్తాలో నిలిచిన నీటిని చూసిన ఎమ్మెల్యే



స్పందించి స్థానికులు ఇచ్చిన సమాచారంతో త్వరలో పరిస్థితిని చక్కదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు,మండల ముఖ్య నాయకులు మరియు కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురకోల రమేష్,జిల్లా కుమార్, వడ్లకొండ రమేష్, వడ్లకొండ ప్రసాద్, ముదురకోల ప్రసాద్,నక్కరాజు, చిరుత ప్రసాద్, చిరుత వీరయ్య , నీలం శ్రీనివాస్, ఆకారపు రాములు,బాల్య ఎర్రప్ప, గిద్ద రాజశేఖర్, ఆకారపు సారయ్య,మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ నుండి పీపుల్స్ వార్ వైపు ప్రస్థానం

- మహిళలకు 50బీసీలకు 45 శాతం
- మిగతా,జనాభా దామాషా ప్రకారం కేటాయిస్తే.....
- ఎలాంటిసాయుధ పోరాటాలకుఆస్కారం ఉండదు
- అమ్మ కథలే శతాధి గ్రంథాలకు పురుడు పోసింది

బిబిశతాధిక గ్రంథాల రచయిత , తెలంగాణ తొలి బిసి కమిషన్ చైర్మన్ ( మాజీ ) బిఎస్ రాములు

- ( సమయం ఇంటర్వ్యూలో )



**ఖమ్మం, అక్టోబర్ 14 : ( సమయం న్యూస్ ) :**మాది కరీంనగర్ జిల్లా జగిత్యాల ప్రాంతం.. ఇప్పుడు జగిత్యాల జిల్లా. చిన్నప్పుడు మా అమ్మ కథలు చెప్పేది, కథల ఆసక్తితో సమీప గ్రంథాలయానికి నేను నా నలుగురు మిత్రులతో వెళ్తుండే , 1964 లో 9వ తరగతి చదువుతు న్నప్పుడు తొలి రచన చేశా..1968 జనవరి మాసంలో తన మొదటి కథ బాలమిత్ర ప్రచురితం అయిందని తెలిపారు.తొలుత దేశభక్తి పేరుతో ఆకర్షించబడిన ప్పటికి.... తరచూ ముస్లింలపై వ్యతిరేకత ప్రకటిస్తున్ననే పథ్యంలో ఆర్ఎస్ఎస్ నిజ స్వరూపం తెలిసిన అనంతరం " నేను సైతం ప్రపంచాగ్నికి ..."సమీద నౌ తాను అంటూఅడవి బాటలపై తన చూపులు సారించారు..... ఆర్ఎస్ఎస్ నుండి పీపుల్స్ వార్ వైపు తన ప్రస్థానాన్ని సాగించారు. శతాధిక గ్రంథాల రచయిత ,తెలంగాణ తొలి బీసీ కమిషన్ చైర్మన్ ( మాజీ )బిఎస్ రాములు. ఆయన సమయం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి యం డి. షఫీయు జమ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను ఆసక్తికరంగా వెల్లడించారు. నిజాం రాజు ,రజాకారులు, ముస్లింలు అంటూ వారిపై వ్యతిరేక ప్రచారం చేస్తున్న సమయంలో70వ దశకం మధ్యలో సినారె , దాశరథి , అభ్యుదయ , దిగంబర కవిత్వం ప్రభావం , విరసం స్నేహం ... ప్రభావ నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ నుండి అడవి బాటలపై తన చూపులు సారించడం జరిగిం దన్నారు. 1977 లోగవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్, రాడికల్ యువజన సంఘం, విరసం లలో 1984 వరకు తన ప్రస్థానం సాగిందని , ఇక్కడే తనకు కుల సమస్య ఎదురైందని వివరించారు. ఆనాడు తాను విస్తృతంగా ఆధ్యాయం చేయడం , పీపుల్స్ వార్ లో ఆనాటి నాయకుల మధ్య కుల సమస్యపై తీవ్ర చర్చలు , భిన్నాభిప్రాయాలు వ్యక్తమైన క్రమంలో సీఎంగా చెన్నారెడ్డి పాలన సాగుతున్న దశలో తను బయటికి వచ్చానని పేర్కొన్నారు. దేశంలో అనేక ప్రధాన సమస్యల తో పాటు ముఖ్యమైన సమస్యగా మన దేశంలో కుల సమస్య ఉందని , మహిళలకు50 శాతం , బీసీలకు 45 శాతం మిగతాశాతాన్ని ఆయా జనాభా దామాషాను బట్టి కేటాయిస్తే సాయిధ పోరాటానికి ఆస్కారం ఉండదని బిఎస్ రాములు స్పష్టం చేశారు. శతాధిక గ్రంథాల గురించి ప్రస్తావించగా తాను ఇప్పటివరకు 120 పుస్తకాలను రచించానని అందులో తెలంగాణ ఉద్యమంపై 42 , బీసీలపై 15 పుస్తకాలు రాశానన్నారు. కథలతో పాటు 18 నవలలను రచించానని వీటితోపాటు సాహితీ విమర్శలు , రాజకీయ సిద్ధాంతపర చర్చల వ్యాసాలు సైతం రాశానని తెలిపారు. బౌద్ధం , పూలే బి అంబేద్కర్ ఇజం సమ్మేళనం ద్వారా మన ప్రజాస్వామ్యం , సాధికారత సాధ్యమవుతాయని శతాధిక గ్రంథాల రచయిత , తెలంగాణ తొలి బీసీ కమిషన్ చైర్మన్ ( మాజీ ) బి ఎస్ రాములు తెలుపగా చాలామంది కమ్యూనిస్టు సిద్ధాంతకర్తలు , విప్లవ వాదులు " కులం ఉపరితల సమస్య మాత్రమే...వర్గ పోరాటం ద్వారానే కుల సమస్య అంతమవుతుందని" పదేపదే సైదాంతిక వాదాన్ని చేస్తున్న దాని పై ప్రశ్నకు సమాధానంగా " అలా అనేవారికి నిజంగా మార్క్సిజం తెలియదని " జవాబిచ్చి , ఇంటర్వ్యూను ముగించారు.

## ఉచిత బస్సు సౌకర్యంతో ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులను ఆదుకోవాలి

- ఉబర్ ఓలా యాప్ లను ప్రభుత్వమే నిర్వహించాలి
- ఆటో కార్మికులకు ఎన్నికలు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- ఆటో కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి
- ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి డిమాండ్
- ఏఐసిటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆటో కార్మికుల ధర్నా






**వరంగల్ అక్టోబర్ 14. (సమయం న్యూస్) :** తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ (ఏఐసిటీయూ) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏకశిలా పార్కు నుండి ర్యాలీగా బయలుదేరి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి తాటికాయల రత్నం అధ్యక్షతన జరిగిన ఆందోళనలో ఏఐసిటియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి రాష్ట్ర నాయకులు నర్ర ప్రతాపు జిల్లా ఉపాధ్యక్షులు మాలోత్ సాగర్ సంఘం గౌరవ అధ్యక్షులు ఎండీ మహబూబ్ పాషా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆటో కార్మికులకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులన్నిటిని కాలరాసే విధంగా ప్రైవేట్ పెట్టుబడుదారులకు అనుకూలంగా ఓలా ఉబర్ లాంటి ప్రైవేట్ సంస్థలను తీసుకొచ్చి కార్మికుల పొట్టలు కొట్టే ప్రయత్నం కొనసాగిస్తుందని కార్మిక హక్కులని కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను నూతన బానిసత్వం లోకి నెట్టే విధంగా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ బస్సుల మూలంగా ఆటో కార్మికుల జీవనోపాధి కోల్పోయి వారి కుటుంబాలు పోషించుకోలేక దుర్భరమైన జీవితాలు గడిస్తున్నారాని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల బాధలను అర్థం చేసుకొని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారంగా సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్ సౌకర్యములు ప్రమాద బీమా సౌకర్యములు కల్పించాలని ఆటోలను ఉచితంగా ఆటో లేని కార్మికునికి అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును వర్తింపజేయాలని మహాలక్ష్మి స్కీం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు నెలకు 4500 రూపాయలు పెన్షన్ సౌకర్యాలని ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పించాలని ఈఎస్ ఐపిఎఫ్ సౌకర్యాలు కూడా రవాణా కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఆందోళను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ ధర్నా అనంతరం డిఆర్ఓ విజయలక్ష్మి గారికి సమస్యలతో కూడిన వినతి పత్రమును అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యూపీఎస్ ఎమ్ రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న సంఘ అధ్యక్షులు ఎస్.కె మదర్ జిల్లా నగర నాయకులు ఎస్ కే.దస్తగిరి ఎంఏ.సలాం ఎస్డి.యాకూబ్ పాషా. ఎస్.కె మదర్ ఎండి. జానీ ఎస్.డి బాబా రహమతుల్లా ఎండి. ఖలీల్ ఎస్ కే.లతీఫ్ ఎండి.అమిదు ఇర్ఫాన్ ఎండి హాజిత్ ఎస్ ఎస్డి. సలీం దామర రమేష్ ఎండి గౌస్ కట్కూరి భాస్కర్ తాటికాయల రాజు తదితరులు పాల్గొన్నారు

15-10-25 Samayam_Layout 1 10/15/2025 1:21 AM Page 7



# మహిళల భద్రత కు అండగా "షీ" టీమ్

- బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై అవగాహన
- అత్యవసర పరిస్థితుల్లో 100, 181 టోల్ ఫ్రీ నెంబర్లు ను సంప్రదించండి
- పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సింహులు

**పూడూర్ మండలం, అక్టోబర్,14(సమయం న్యూస్) :** మహిళల భద్రత కోసమే "షీ" టీమ్ నిరంతరం పనిచేస్తుందని పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు తెలిపారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం చేన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధి సోమన్గుర్తి గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సింహులు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ మాట్లాడుతూ మహిళలు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా ఏర్పరిచిన టోల్ ఫ్రీ నెంబర్లు 100, 181 ను సంప్రదించాలని అన్నారు. అదేవిదంగా







మొబైల్ వాడకం దారులు అనుకొని పరిస్థితులలో సైబర్ క్రైమ్ లో మోసపోయినట్లు గుర్తించిన వెంబడి టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అంతే కాకుండా మహిళలు బాలికలు టి-సేఫ్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలన్నారు. ముఖ్యంగా యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ యాక్ట్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ, తదితర అంశాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఉపాద్యాయులతో పాటు షీ టీం సభ్యులు శోభ,బి. సావిత్రి ఉన్నారు.

# సంక్షేమ పథకాలలో ముదిరాజులకు సముచిత ప్రాధాన్యత

- బీరంగూడలో ముదిరాజ్ మహిళా భవనం ప్రారంభం
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, అక్టోబర్ 14 (సమయం న్యూస్) :** ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముదిరాజులకు సముచిత ప్రాధాన్యత అందిస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ తండ్రి మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం సొంత నిధులతో నిర్మించిన ముదిరాజ్ మహిళా భవనాన్ని మంగళవారం స్థానిక నాయకులతో కలిసి స్థానిక శాసనసభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ముదిరాజుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని అన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముదిరాజులకు సంబంధించిత ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు తండ్రి జ్ఞాపకార్థం భవనం నేర్పించడం పట్ల నరసింహ గౌడ్ ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముదిరాజ్ మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజల సౌలభ్యమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- ఇస్నాపూర్‌లో పౌరసేవ కేంద్రం ప్రారంభం

**పటాన్ చెరు, అక్టోబర్ 14 (సమయం న్యూస్):** రాష్ట్ర ప్రజల సౌలభ్యం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీలో నూతనంగా నిర్మించిన పౌర సేవ కేంద్రం భవనాన్ని రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి శ్రీదేవితో కలిసి స్థానిక శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు త్వరితగతిన, పారదర్శకంగా సేవలు అందించాలన్న ఉద్దేశంతో పౌర సేవ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇలాంటి కేంద్రాల ద్వారా ప్రజలు మున్సిపల్ సేవల కోసం కార్యాలయాలను తిరగకుండానే ఒకే చోట అన్ని సౌకర్యాలను పొందగలరని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌలభ్యమే లక్ష్యంగా మున్సిపల్ వ్యవస్థను ఆధునీకరించే దిశగా కృషి చేస్తోందని చెప్పారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ కొత్త భవనం ఆధునిక సదుపాయాలతో రూపుదిద్దుకున్నదని, ఇది ప్రజలకు మరింత మెరుగైన సేవలందించడంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. నూతన మున్సిపాలిటీల ఏర్పాటుతో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి ఫాల్గుణ కుమార్, కమిషనర్ వెంకట కిషన్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# ఆయిల్ ఫామ్ సాగు తో అధిక లాభాలు.



**రాయపోల్,అక్టోబర్14:** ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని గజ్వేల్ ఎడిఎ బాబునాయక్ అన్నారు. మంగళవారం మండలం లోని మంతూర్ గ్రామంలో రైతు నాచగిరి ఆయిల్ పామ్ తోటలో మంగళవారం ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా నాచగిరి మాట్లాడుతూ, తాను 3.20 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి, కేవలం ఆరు నెలల్లోనే రూ. 1,85,000 ఆదాయాన్ని పొందినట్లు తెలిపారు. అనంతరం బాబు నాయక్ ఆయిల్ పామ్ సాగులో ఉన్న లాభాలు, మెళకువలు, నికర ఆదాయం, మల్చింగ్ విధానం, నీటి సరఫరా పద్ధతులు, సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్.నరేష్, ప్లాంట్ మానిటరింగ్ ఆఫీసర్ రాములు, ఎఈఓ ప్రవీణ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాకేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సీపీ



**కాజీ పేట అక్టోబర్14( సమయం న్యూస్).:** రేపు కాజీపేట లోని పి.జి.ఆర్ గార్డెన్స్ లో జరిగే నర్సంపేట శాసనసభ్యులు దొంతుమాధవరెడ్డి మాతృమూర్తి దశ దిన ఖర్మ కార్యక్రమానికి రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతుండటంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులతో కలసి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి భద్రత కోసం తీసుకోవల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.

# విభజన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం విఫలం

- ఆర్.ఎస్ యూ జాతీయ అధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి



**కొడంగల్ అక్టోబర్,14(సమయం న్యూస్) :** రేవాల్యూషనరి విద్యార్థి సంఘం (ఆర్ ఎస్ యూ) తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షుడు భీమరాజు అధ్యక్షతన వికారాబాద్ జిల్లా కొడంగల్ లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ 2014 లో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ను రెండు రాష్ట్రాలుగా విభజించే క్రమంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షంలో ఉన్న బిజెపి పార్టీ రెండు ప్రాంతాలకు నిధుల నియామకాల్లో సమాన న్యాయంతో పాటు రెండు ప్రాంతాల అభివృద్ధికి హామీలు ఇచ్చినా.. 2014లో బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 15 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క హామీని అమలు చేసిన పాపన పోలేదని ఆరోపించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రజలను ఓటర్లుగా మాత్రమే చూసి రాజకీయ లబ్ధి పొందుతున్నారన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి నిధులు కేటాయించే పరిస్థితి లేదని, అలాగే కేంద్ర స్థాయి విద్యా సంస్థల ఏర్పాటుకు కృషి చేయడం లేదన్నారు. పార్లమెంటులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఎంపీలు, రాజ్యసభ సభ్యులు 2014 నుంచి ఇప్పటి వరకు ఏ ఒక్క రోజు తెలుగు రాష్ట్రాల సమస్యలు, రాష్ట్రాల్లో ఉన్న నిరుద్యోగుల సమస్యల పరిష్కారం, విజన చట్టంలో ఉన్న హామీల కోసం చర్చించిన దాఖలాలు లేవన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే పదవులు అనుభవిస్తూ కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. ఆర్ ఎస్ యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీ వేదికగా రెండు రాష్ట్రాల విద్యార్థుల సమస్యలతో పాటు నిరుద్యోగ, వెనుకబడిన ప్రాంతాల సమస్యలు, విభజన హామీల అమలకు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. విద్యార్థి నాయకులు శ్రీనివాస్, మహేష్, వెంకటేష్, అశోక్, రాము పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొని, మృతుల కుటుంబాలను పరామర్శించినమాజీ జడ్పిటీసి మేడిశెట్టి రాములు.



**వరంగల్ అక్టోబర్ 14. (సమయం న్యూస్) :** ఈరోజు అన్నారం షరీఫ్ గ్రామంలో పాషా(క్యాంటీన్)ఇంట్లో జరిగిన గ్యార్వి షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొని, దర్గా ముజావర్లు కీ "శే "బోలేషావలి, నూరోద్దీన్, రబ్బానీ మరియు గౌస్ పాషా ల తల్లి ఇటీవల మరణించగా పరామర్శించి, కల్లెడ గ్రామం లో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ బాల్లే రాజు తండ్రి ఇటీవల గుండెపోటుతో మరణించగా పరామర్శించిన మాజీ జడ్పిటీసి, సీనియర్ రాజకీయ నాయకులు మేడిశెట్టి రాములు. వారివెంట జిల్లా పరిషత్ మాజీ సభ్యులు మహ్మద్ సర్వర్, నాయకులు గోనె సంపత్, కంటెమ్ ఏకాంతం,ఆదొండబిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# పోలేపల్లి ఎల్లమ్మ దేవతను దర్శించుకున్న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మహబూబ్ నగర్ రీజినల్ మేనేజర్ శీల



**దుద్యాల మండలం, అక్టోబర్,14(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల్ మండల పరిధిలోని పోలేపల్లి ఎల్లమ్మ దేవతను తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మహబూబ్ నగర్ రీజినల్ మేనేజర్ శీల, ఆడిట్ ఆఫీసర్ చిన్న, ఫీల్డ్ ఆఫీసర్ సాయి సంపత్ రెడ్డిలు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో పాల్గొన్న వారిని ఆలయ ఈవో రాజేందర్ రెడ్డి, చైర్మన్ జయరాములు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నెయ్య, నరసింహ, ముని కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు తో అధిక లాభాలు.



**రాయపోల్,అక్టోబర్14:** ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని గజ్వేల్ ఎడిఎ బాబునాయక్ అన్నారు. మంగళవారం మండలం లోని మంతూర్ గ్రామంలో రైతు నాచగిరి ఆయిల్ పామ్ తోటలో మంగళవారం ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా నాచగిరి మాట్లాడుతూ, తాను 3.20 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి, కేవలం ఆరు నెలల్లోనే రూ. 1,85,000 ఆదాయాన్ని పొందినట్లు తెలిపారు. అనంతరం బాబు నాయక్ ఆయిల్ పామ్ సాగులో ఉన్న లాభాలు, మెళకువలు, నికర ఆదాయం, మల్చింగ్ విధానం, నీటి సరఫరా పద్ధతులు, సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్.నరేష్, ప్లాంట్ మానిటరింగ్ ఆఫీసర్ రాములు, ఎఈఓ ప్రవీణ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాకేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు నిత్యవసర వస్తువుల పంపిణీ

- జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ పూడూరు సుధాకర్



**పటాన్ చెరు(జిన్నారం), అక్టోబర్ 14 (సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా జన్నారం మున్సిపల్ పరిధిలోని పారిశుధ్య కార్మికులకు శుక్రవారం బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు పూడూరు సుధాకర్ నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలలుగా పారిశుధ్య కార్మికులకు జీతాలు లేకపోవడంతో వారి పరిస్థితిని అర్థం చేసుకుని తన వంతు సహాయంగా నిత్యవసర వస్తువులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.మున్సిపల్ కార్మికులు విధులు నిర్వహించకుంటే పారిశుధ్య పరిస్థితి అధ్వానంగా మారుతుందని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్మికులకు తక్షణమే వారి జీతాలను చెల్లించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆదాయాలు లేని మున్సిపాలిటీలను ఏర్పాటు చేసి ప్రజలపై పెనుబారం ప్రభుత్వం మోపుతుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల వీరేష్, డబ్బు ప్రవీణ్, కాషా ఆంజనేయులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం ప్రభుత్వ భూముల అక్రమ ఆక్రమణలు

- రక్షణ బాధ్యత బొల్లారం మున్సిపల్ కమిషనర్ కు అప్పగింత

- జిన్నారం తహసీల్దార్ దేవదాస్ ఆదేశాలు



**పటాన్ చెరు (జిన్నారం), అక్టోబర్ 10 (సమయం న్యూస్):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోగల ప్రభుత్వ భూములపై అక్రమంగా ఆక్రమణలు జరుగుతున్నాయని తహసీల్దార్ కార్యాలయం గుర్తించింది. జిన్నారం తహసిల్దార్ దేవదాసు ఆదేశాల మేరకు బొల్లారం మున్సిపల్ కమిషనర్ కిషన్, బొల్లారం పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం పంపించమని మంగళవారం మండల గిర్దావార్ జయప్రకాష్ నారాయణ తెలిపారు. సర్వే నంబర్లు 242 ,243 లోని మొత్తం విస్తీర్ణం 35 గంటల ప్రభుత్వ భూములను కొంతమంది వ్యక్తులు ఆక్రమించి, నివాస ప్లాట్లుగా విభజించి అమ్మకాలకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. బొల్లారం గ్రామానికి చెందిన జితేంద్ర అనే వ్యక్తి ఈ అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని తహసీల్దార్ నివేదిక పేర్కొంది. ఆయన ఆక్రమణ చేసిన భూమిని అమాయక కొనుగోలుదారులకు విక్రయించడం ద్వారా ప్రభుత్వానికి నష్టం కలిగిస్తున్నాడని తెలిపారు. ఈ చర్యలు మోసపూరితమైనవని, సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులను ఆదేశిం చారు. మున్సిపల్ కమిషనర్ కిషన్ కి ప్రభుత్వ భూములను రక్షించే చర్యలు చేపట్టాలని, అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలను నిరోధించాలని సూచించారు. అక్టోబర్12న గిర్దావార్ ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును గుర్తుతెలియని వ్యక్తులు తొలగించారని ఆయన పేర్కొన్నారు.

# కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అందించిన మంత్రి శ్రీమతి కొండ సురేఖ

- చెక్కుల పంపిణీలో మంత్రి “సురేఖ” తో కలిసి హాజరైన 42వ డివిజన్ కార్పొరేటర్ “గుండు చందన పూర్ణచందర్”

- 42వ డివిజన్లో 30 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**వరంగల్ అక్టోబర్ 14. (సమయం న్యూస్) :** సంక్షేమ పథకాల అమలులో “శ్రీ రేవంత్ రెడ్డి” ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని అందులో భాగంగానే ఈరోజు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అందించడం జరిగిందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు “శ్రీమతి కొండ సురేఖ” అన్నారు. మంగళవారం రోజున శివనగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్లో తూర్పు నియోజకవర్గానికి చెందిన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులతోపాటు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి “శ్రీమతి కొండా సురేఖ” అందించినారు. ఈ సందర్భంగా “శ్రీమతి కొండా సురేఖ” మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వివాహం జరిగిన తర్వాత చాలా రోజులు వేచి చూస్తే తప్ప కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు వచ్చేవి కావని, కానీ “శ్రీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం” ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కూడా వివాహాలు జరిగిన వెంటనే వారు దరఖాస్తు చేసుకోగానే జాప్యం చేయకుండా లబ్ధిదారులకు చెక్కులను అందించడం జరుగుతున్నదని అన్నారు. 42వ డివిజన్ కార్పొరేటర్ “గుండు చందన పూర్ణచందర్” మాట్లాడుతూ 42 వడివిజన్లోని 30 మంది లబ్ధిదారులకు మంత్రి “శ్రీమతి కొండా సురేఖ” గారి చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించడం జరిగినదని అన్నారు. చెక్కులను అందించిన మంత్రి “శ్రీమతి కొండా సురేఖ” గారికి మా డివిజన్ లబ్ధిదారులందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

# జాతీయ అండర్ -23 అథ్లెటిక్ క్రీడల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,మేయర్,కమిషనర్..



**వరంగల్ అక్టోబర్ 14. (సమయం న్యూస్) :** వరంగల్ పశ్చిమం మూడు రోజుల పాటు జరిగే వేడుకలకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశం..అథ్లెటిక్ నిర్వాహనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగ నిధులు మంజూరుఈ నెల 16 వ తేదీ నుంచి 18 వరకు హనుమకొండ జవహర్ స్టేడియం వేదికగా జరగనున్న అండర్ - 23 జాతీయ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని మున్సిపల్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు సూచించారు. మేరకు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్ ,అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు గార్లతో కలిసి పరిశీలించారు.వివిధ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు వస్తున్న నేపథ్యంలో మంచినీరు,వైద్య మరియు పరిశుభ్రత,లైటింగ్ తదితర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.అథ్లెటిక్ నిర్వహణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.భద్రత పరమైన ఏర్పాట్లను పోలీస్ శాఖ వారు పర్యవేక్షణ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అశోక్,డిప్యూటీ కమిషనర్ రవీందర్,MHO రాజిరెడ్డి,EE రవీందర్,DE సారంగం మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా లో ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలి

● అధికారులకు ఆదేశించిన -కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, అక్టోబర్,14(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా లో ఇసుక అక్రమ రవాణా జరుగకుండా పకడ్బందిగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.మంగళవారము కలెక్టర్ చాంబర్ లో సంబంధిత అధికారులతో ఇసుక రవాణా పై సమావేశము నిర్వహించారు.జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇర్రిగేషన్, గ్రౌండ్ వాటర్, రెవెన్యూ శాఖల సమన్వయంతో జాయిట్ ఇన్స్పెక్షన్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) లింగ్యా నాయక్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, ఎ.డి.మైన్స్ సత్యనారాయణ, గ్రౌండ్ వాటర్ ఎ డి రవి, ఎ ఓ పర్వీన బేగం,డి సెక్షన్ సుపరిండేన్డేంట్ మున్నిర్, ఇ డి ఎం మహమూద్, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రతి విద్యార్థికి అపార్ ఐడి తప్పనిసరిగా ఉండాలి .

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాద్ రూరల్, అర్బన్, మావల లో క్యాంప్ ఏర్పాటు



**ఆదిలాబాద్ అక్టోబర్14( సమయం న్యూస్). :** సోమవారం ఆదిలాబాద్ అర్బన్, ఆదిలాబాద్ రూరల్ , మావల మండలాలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధి కారులు , ఆర్డీఓ , జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్ , జిల్లా పంచాయతీ అధికారి జిల్లా ఈ మేనేజర్ లతో గూగుల్ మీట్ ద్వారా పలు అంశాల పై జిల్లా కలెక్టర్ చర్చించి ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 15వ తారీకు నుంచి ఈ మూడు మండలాలలో ఒకేసారి ఆధార్ అప్డేషన్ , బర్త్ సర్టిఫికెట్స్, రెసిడెంట్ సర్టిఫికెట్స్ క్యాంప్స్ నిర్వహించబడతాయని దీనికి సంబంధించి అధికారులు అన్నీ కూడా సిద్ధం చేసుకుని ఈ మూడు మండలాలలో విద్యార్థులకు అపార్ ఐడి జనరేట్ చేయడానికి అన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సెక్టోరల్ అధికారి రఘు రమణ మూడు మండలాల ఎంఈఓ లు , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మండల ప్రత్యేక అధికారుల వసతి గృహాల తనిఖీలు,



**మహబూబాబాద్ అక్టోబర్14( సమయం న్యూస్). :** ప్రభుత్వ సూచనలు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఆదేశాల మేరకు జిల్లాలో మూడు రోజులు హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, శానిటేషన్, ఫుడ్ సేఫ్టీ క్వాలిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కేజీవీబీ అన్ని విద్యాసంస్థల వసతి గృహాలలో తనిఖీల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది.విద్యార్థినీ, విద్యార్థులకు సంబంధించి వసతి గృహాలు, పాఠశాలల్లో పిల్లలకు పౌష్టిక ఆహారం నాణ్యమైన సాంకేతిక విద్య, సానిటేషన్, డైట్ మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్, భోజనం, డిన్నర్, స్నాక్స్, పరిసరాల పరిశుభ్రత పిల్లల ఆరోగ్య, మానసిక వైద్య పరీక్షలు చేపట్టి ఉన్నత విద్యా ప్రమాణాలను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని అందుకోసం మండల స్థాయి ప్రత్యేక అధికారులను, తాసిల్దారులను, ఎంపీడీవోలను, సంబంధిత అన్ని విభాగాల అధికారులను తమ పరిధిలో గల వసతి గృహాల తనిఖీ పరిశీలన చేసి పరిస్థితి గమనించి నివేదికలు అందించుటకు ఆదేశించడం జరిగింది. అందులో భాగంగానే ఈరోజు జిల్లాలోని వివిధ మండల ప్రత్యేక అధికారుల వసతి గృహాల పర్యటన వివరాలు.

# మంత్రిని కలిసిన నాయకులు.



**రాయపోల్,అక్టోబర్14:** రవాణా శాఖ,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మంగళవారం హైదారాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఆయను కలిసిన వారిలో వీరారెడ్డి పల్లి గ్రామ అధ్యక్షులు పాపని ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# మండల కార్యాలయాల సముదాయ నిర్మాణానికి ప్రణాళికలు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్



**ఖమ్మం, ఆక్టోబర్ 14: ( సమయం న్యూస్ ) :** సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణానికి ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్ చాంబర్ లో మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీ హాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణం పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. సమీకృత మండల కార్యాలయ సముదాయ భవనాల నిర్మాణ మ్యాప్ లను పరిశీలించి, ఆర్ అండ్ బీ అధికారులు కలెక్టర్ పలు సూచనలు చేశారు. రూరల్ మండల స్థాయిలో ప్రజల సౌకర్యార్థం అన్ని కార్యాలయాలు ఒకే చోట అన్ని వసతులతో ఉండే విధంగా నిర్మించాలని, దీనికి తగిన విధంగా ప్రణాళికలు, భవనాలు, కావాల్సిన వసతుల నమూనా తయారు చేయాలని అన్నారు.మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ, సబ్ రిజిస్ట్రార్, వ్యవసాయ శాఖ మొదలగు అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేలా సముదాయం ఉండే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. మండల కార్యాలయం నిర్మించిన తర్వాత నిర్వహణ కూడా సక్రమంగా జరిగేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. అంతర్గంగా 30 ఫీట్ల రోడ్డు, ఫైర్ సేఫ్టీ సూచనలు పాటిస్తూ నిర్మాణాలు జరగాలని అన్నారు. మండల కార్యాలయ సముదాయానికి అవసరమైన విద్యుత్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు సమకూర్చుకునేలా ప్లాన్ లో పొందుపర్చాలని అన్నారు. సమీకృత మండల కార్యాలయ సముదాయం వద్ద అవసరమైన పార్కింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా త్రాగు నీటి సరఫరా కనెక్షన్ తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫ్లోర్ లో ప్రజల వెయిటింగ్ ఏరియా ఉండాలని, అక్కడ త్రాగు నీటి ట్యాప్ ఉండాలని అన్నారు. కార్యాలయాల్లో ఫైల్స్ పెట్టెందుకు స్టోరేజ్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బీ డిఇ భగవాన్, ఏఇ కోటేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి వేరుశనగ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని,

**వరి పంటతో పోల్చితే వేరుశనగ వేయడం ద్వారా తక్కువ పెట్టుబడి తో మంచి లాభాలను పొందవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.**








**పెద్దమండది,మండలం, అక్టోబర్,14(సమయం న్యూస్)** మంగళవారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండల పరిధిలోని బలిజపల్లి గ్రామ రైతు వేదికలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ నూనె గింజల ఉత్పత్తి పథకం కింద వేరుశనగ రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై రైతులకు సబ్సిడీ కింద కదిరి లేపాక్షి రకం వేరుశనగ విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడికి వచ్చిన పలువురు వేరుశనగ రైతులతో మాట్లాడి పంట పెట్టుబడికి అయ్యే ఖర్చు వివరాలను పూర్తయిన తర్వాత వచ్చే దిగుబడి వివరాలను తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వరి పంటతో పోల్చితే వేరుశనగ వేయడం ద్వారా తక్కువ పెట్టుబడి తో మంచి లాభాలను పొందవచ్చని చెప్పారు. కాబట్టి రైతులు పంట మార్పిడి విధానాలను అవలంబించాలని ఎప్పుడూ ఒకే రకం పంట కాకుండా నూనె గింజలను కూడా ఉత్పత్తి చేయాలని సూచించారు. వేరుశనగ నూనె గింజలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. ముఖ్యంగా వనపర్తి వేరుశనగకు అఫ్లో టాక్సిన్ అనే శిలింధ్రం లేకపోవడం వల్ల డిమాండ్ ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వం అందజేస్తున్న ఈ సబ్సిడీ వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సబ్సిడీ విత్తనాలను పొందిన రైతులు పంట ఉత్పత్తి అయిన తర్వాత పెద్దమందడి ఎఫ్ పి ఓ కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. సబ్సిడీ ద్వారా ఈ విత్తనాల పంపిణీ కార్యక్రమం తో ఎకరానికి రైతులకు రూ. 10 వేల పెట్టుబడి తగ్గుతుందని చెప్పారు. కాబట్టి రైతులు ఈ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వేరుశనగ ద్వారా మంచి దిగుబడిని సాధించాలని కలెక్టర్ సూచించారు. పంట ఉత్పత్తి విషయంలో రైతులకు వ్యవసాయ శాఖ తరఫున శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, తహసిల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో, ఏ డి ఏ ఓ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం

● కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా.!!



**శివంపేట్ అక్టోబర్ 14 ( సమయం న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని బిఖ్య తాండ గ్రామపంచాయతీ పరిధిలోని సిత్య తాండాకు చెందిన మునావత్ రాములు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా రాములు కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల సహాయార్థం తన సొంత నిధుల నుండి 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఇదే తండాకు చెందిన ధనావత్ దన్సింగ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ధన్సింగ్ కుటుంబాన్ని పరామర్శించి తన సొంత నిధుల నుండి అంత్యక్రియల సహాయార్థం 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

అనంతరం చిన్న గొట్టిముక్కుల గ్రామపంచాయతీకి చెందిన మన్నే సత్తయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా సత్తయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి సొంత నిధుల నుండి అంత్యక్రియల సహాయార్థం 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఖ్యాతాండ, సిత్యాతాండ, మరియు చిన్న గొట్టిముక్కులచెందినకాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## నూతన డిజిపి బత్తుల శివధర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఈ.వి. శ్రీనివాస్ రావు



**వరంగల్ అక్టోబర్ 14. (సమయం న్యూస్) :** హనుమకొండ: ఇటీవల రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి)గా బాధ్యతలు స్వీకరించిన బత్తుల శివధర్ రెడ్డి గారిని హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు మరియు బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్టోబర్ 21 నుండి ప్రారంభమయ్యే పోలీస్ అమరవీరుల వారోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరారు. దీనికి డిజిపి బత్తుల శివధర్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించి, పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు .

## మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించాలి

- వనపర్తి జిల్లా న్యాయ సేవ సాధికారత సంస్థ కార్యదర్శి వి. రజని




**వనపర్తి జిల్లా, అక్టోబర్ 14(సమయం న్యూస్) :** మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని వనపర్తి జిల్లా న్యాయ సేవా సాధికారత సంస్థ కార్యదర్శి వి. రజని అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా మదనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో న్యాయ సేవా సాధికారత సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి వి. రజని హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధం, బాల కార్మిక నిర్మూలన, మోటార్ వెహికల్ , ఉచిత నిర్బంధ విద్యా చట్టాలపై అవగాహన కల్పించారు. గోల్డెన్ ట్రయాంగల్ అనబడే ఆర్టికల్ -14, 19, 21 గురించి వివరించారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికై లీగల్ లిటరసీ క్లబ్ ఏర్పాటు చేశారు. మహిళలు, చిన్న పిల్లలు, వయో వృద్ధులకు, మైనారిటీ, ఎస్ . సి, ఎస్. టి వర్గాల ప్రజలు ఉచిత న్యాయ సహాయం కోసం 15100 నెంబరుకు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, సీనియర్ న్యాయవాది అశోక్ గౌడ్, కే జి బి వీ స్పెషల్ ఆఫీసర్ రేణుకా , పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

● జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు



**వనపర్తి జిల్లా, అక్టోబర్ 14(సమయం న్యూస్) :** మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో నిర్మాణానికి నోచుకొని వినియోగించకుండా ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని కళాశాల ప్రిన్సిపాల్ కు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కళాశాలలో కొందరు విద్యార్థులను బయట కింద కూర్చోబెట్టడంపై అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్, విద్యార్థినులను తరగతి గదిలోనే కూర్చోబెట్టాలని సూచించారు. మరుగుదొడ్లు, తరగతి గదుల విషయంలో విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా అదనపు తరగతి గదుల నిర్మాణం గురించి సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, నిర్మాణానికి ఎంత ఖర్చవుతుందని అంశంపై ఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ బంద్ ను జయప్రదం చేయండి

● కేడిపి జేఏసీ కన్వీనర్ కోట్రికే లక్ష్మీనారాయణ,

● కో కన్వీనర్ గంటి సురేష్ కుమార్




**కొడంగల్ మున్సిపాలిటీ( మం)అక్టోబర్,14(సమయం న్యూస్) :** కొడంగల్ : మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపునకు నిరసనగా కేడిపి జేఏసీ ఆధ్వర్యంలో గురువారం కోడంగల్ బంద్ కు పిలుపునిచినట్లు కొడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్య కార్య చరణ కమిటీ కన్వీనర్ కోట్రికే లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ గంటి సురేష్ కుమార్, రమేష్ బాబులు తెలిపారు, మంగళవారం కోడంగల్ లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గురువారం నిర్వహించే బంద్ కు ప్రజలు అందరూ సహకరించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కోడంగల్ లో మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పుడు తరలించడం సరైంది కాదన్నారు. కోడంగల్ ను ఎడ్యుకేషన్ హబ్ గా చేస్తామని చెప్పడంతో కోడంగల్ ప్రజలు అభివృద్ధిపై అనేక ఆశలతో ఎదురు చూశారన్నారు. విద్యాలయాలను తరలిస్తున్నట్లు వస్తున్న వార్తలతో కొడంగల్ ప్రజలు నిరాశలో ఉన్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాలయల తరలింపు నిర్ణయంను వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎం.గౌసన్, నవాజ్, నందారం రాజు, సూర్య నాయక్,పవన్ లాహోటి,ఆరిఫ్,విఖర్, తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలు

● మంబాపూర్‌లో ఘనంగా బోనాల పండుగ.

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిమ్ముల గోవర్ధన్ రెడ్డి.



**పటాన్ చెరు, జిన్నారం, అక్టోబర్ 14,(సమయం న్యూస్):** బోనాల పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి అన్నారు.

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని మంబాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో బోనాల పండుగను గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరై, అమ్మవారి దర్శనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో దేవాలయాలు ఆధ్యాత్మిక శక్తిని పెంపొందిస్తాయని, బోనాల పండుగలు మన సాంప్రదాయ సంస్కృతికి ప్రతీకలని తెలిపారు. గ్రామ యువకులు, మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. గ్రామ ప్రజల ఐక్యతతో ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఏడాది మరింత వైభవంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, దయానంద్, సదానంద రెడ్డి, చాకలి ప్రకాష్, దయానంద్ సత్యనారాయణ, లక్ష్మణ్, రాజు, యాదగిరి,ప్రకాష్ యువకులు, సిజిఆర్ ట్రస్ట్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక భక్తులు భారీగా పాల్గొన్నారు.

# ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి

- ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాల ప్రకారం ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని
- జిల్లా కలెక్టర్- ఆదర్శ్ సురభి ఆదేశించారు.




**వనపర్తి, అక్టోబర్,14(సమయం న్యూస్) :** మంగళవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ తో కలిసి ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్ల అంశంపై సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి, ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాల ప్రకారం ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం ఏఈఓ లకు, పీపీసీ ఇంచార్జి లకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. రాబోయే 10 రోజుల్లో క్రాప్ బుకింగ్ నిర్వహించి జిల్లాలో ఎంత విస్తీర్ణంలో సాగు చేశారు, ఎంత ధాన్యం ఉత్పత్తి అవుతుందనే పక్కా సమాచారాన్ని తెలియజేయాలనీ జిల్లా వ్యవసాయ అధికారికి ఆదేశించారు. ధాన్యం ఉత్పత్తి ఆధారంగా జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై ముందుకు వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. నాణ్యమైన ధాన్యాన్ని గుర్తించే విషయంపై బుధవారం మండల వ్యవసాయ అధికారులకు, ఏఈఓ లకు సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. ఆ తర్వాత వారు ప్రతి పి పి సి ఇన్చార్జిలకు నాణ్యమైన ధాన్యాన్ని గుర్తించే విధంగా, అన్ని అంశాలపై శిక్షణ ఇవ్వాలని, శిక్షణ కార్యక్రమానికి ప్రతి పీపీసీ నుంచి ఇద్దరు తప్పనిసరిగా హాజరు అయ్యేలా చూసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా బ్యాంక్ గ్యారంటీలు సమర్పించిన రైస్ మిల్లర్లకే ధాన్యం కేటాయించడం జరుగుతుందని వారికి సమావేశం నిర్వహించి తెలియజేయాలన్నారు. వరి ధాన్యం కొనుగోళ్లలో ట్రాన్స్పోర్ట్, హమాలి కొరత ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేయబోయే అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన కనీస సదుపాయాలు తాగునీరు, టెంట్ సహా కొనుగోళ్లకు కావలసిన సామాగ్రి బరువు కొలిచే యంత్రాలు, గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, తేమ కొలిచే యంత్రాలు, సన్న దొడ్డు రకాన్ని గుర్తించే కాలిపర్స్ లు, అన్ని అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డి ఎం జగన్ మోహన్, డి సి ఓ రాణి, డి ఆర్ డి ఓ పి డి ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, డిటిఓ మానస, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, తూనికలు కొలతల అధికారి రవీంద్ర, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద 44.6 కేజీల ఎండు గంజాయి స్వాధీనం




**భద్రాద్రి కొత్తగూడెం,అక్టోబర్14 :( సమయం న్యూస్ )** భద్రాచలం RTAచెక్ పోస్ట్ వద్ద 44.6 కేజీల ఎండు గంజాయి తో పాటు 3 ద్విచక్ర వాహనాలుభద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో113 లీటర్ల నాటు సారాయి ను మంగళవారం ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఏ ఈ ఎస్ కే. తిరుపతి ఆధ్వర్యంలో ఎస్సై శ్రీహరి , పోలీసు సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. భద్రాచలంర్టిఏ చెక్ పోసవద్ద అనుమానాస్పదంగా ఒకదాని వెనుక ఒకటి వస్తున్న3 ద్విచక్ర వాహనాలనుషొతనిఖీ చేయగా వాటిలో మొత్తం 44.6 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. ఈ గంజాయి సూర్యాపేట జిల్లాకు చెందిన ఇద్దరూనోతు మహేష్, గుగులోతు అశోక్ లు కర్ణాటక రాష్ట్రం బెంగళూరు కు చెందిన నలుగురు రిజ్వాన్ పాషా,ఇమ్రాన్ పాషా,మంజునాథ, కేశవ్ లు ఒడిశా రాష్ట్రం లోని మల్కాన్ గిరి బిబి సీలేరునుండి హైదరాబాద్ , బెంగళూరు కు తరలిస్తూ నిందితులు పట్టుపడ్డారు . సారపాకషొఇరవెండి గ్రామాల లలో అక్రమ నాటు సారాయిగంజాయి ,ద్విచక్ర వాహనాలు,నాటు సారాయి , సెల్ ఫోన్ లను తదుపరి విచారణ నిమిత్తం 15 మంది పై కేసు నమోదు చేసి భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ లో ఉంచారు. హెడ్ కానిస్టేబుల్స్ కరీం, బాలు, కానిస్టేబుల్స్ సుధీర్,హరీష్,విజయ్, వీరబాబు,ఉపేందర్ లు తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ డైరెక్టర్ శానవాజ్ ఖాసిం , ఉమ్మడి జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి , అసిస్టెంట్ కమిషనర్ గణేష్ ఆదేశాల మేరకు ఈ తనిఖీ చేపట్టారు. ఈ విధంగా ఏదైనా అక్రమ రవాణా కు సంబంధించిన సమాచారం తెలిసిన పక్షంలో టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు సమాచారం అందించగలరని, మీ వివరాలు గోప్యం గా ఉంచబడతాయి అని ఏ ఈ ఎస్ కే ..తిరుపతి పేర్కొన్నారు.

## "ఆరోగ్య మహిళ" పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీం నగర్ అక్టోబర్ 14( సమయం న్యూస్) :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో "ఆరోగ్య మహిళ" కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్షలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నగరంలోని సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించు కుంటున్న మహిళలతో మాట్లాడి ఉచిత పరీక్షల గురించి మరింత మందికి తెలియజేయాలన్నారు. ఆరోగ్య మహిళ పరీక్షల రికార్డు పరిశీలించారు. రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాలను పక్కాగా నమోదు చేసి వారికి ప్రతి నెలా మందులు అందజేయాలనీ అన్నారు. ప్రయివేటు స్టోర్స్ లభించే అన్ని మందులు ప్రభుత్వ ఆసుపత్రి లో ఉచితంగా అందజేస్తారనే విషయం ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో రీస్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. గర్భిణీలకు సిజేరియన్ కాన్పు వల్ల కలిగే సమస్యలను వివరించి సాధారణ డెలివరీలకు ప్రోత్సహించాలన్నారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా బరువు తూస్తూ హేమోగ్లోబిన్ పరీక్ష చేయాలన్నారు. హెచ్ బి తక్కువ ఉన్న మహిళలకు ఐరన్ మాత్రలు అందజేయడంతో పాటు పోషకాహారం సూచించాలని తెలిపారు. అనంతరం ఆరోగ్య మహిళ పరీక్షల్లో భాగంగా ఈ ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ వాహనంలో 2డి ఎకో, ఎక్సరే, మమ్మోగ్రఫి పరీక్షల తీరును కలెక్టర్ పరిశీలించారు. వైద్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు ధీటుగా విద్యా బోధన.

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ అక్టోబర్14( సమయం న్యూస్).** :జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రైవేటు బదులకు ధీటుగా నాణ్యమైన విద్యాబోధన అందుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ (జి) మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిస్థితులను పరిశీలించారు. తరగతి గదులను పరిశీలిస్తూ విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడారు. విద్యార్థులు యూనిఫార్ములు, నోటుబుక్లు, పాఠ్యపుస్తకాలు అందుకున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఉపాధ్యాయుల దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు పూర్తయిన సిలబస్పై సమీక్ష చేశారు. సామాన్య శాస్త్ర పాఠానికి సంబంధించిన పటాలను బోరు పై గీయించి, విద్యార్థుల అవగాహన స్థాయిని అంచనా వేశారు. బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు. పరీక్షలపై భయపడకుండా స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. పదవ తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో కీలక మలుపని, క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఉన్నత స్థానాలను సాధించవచ్చు అని కలెక్టర్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. విద్యార్థుల హాజరు శాతం, సిలబస్ పురోగతి, బోధన నాణ్యతపై వివరాలు కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఉపాధ్యాయులు, విద్యార్థులు పూర్తి హాజరు నమోదు కావాలని ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థు లను గుర్తించి ప్రత్యేక ప్రణాళికలతో వారిని మెరుగుపరచాలని సూచించారు .పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో నేర్చుకునేలా చూడాలని అన్నారు. సిలబస్ను నిర్ణీత సమయంలో పూర్తి చేయడంతో పాటు, పునరావృత పరీక్షల ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేయాలని సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థిని ప్లక్ష్య స్వయంగా వేసిన కలెక్టర్ చిత్రపటాన్ని అందించగా, ఆమె ప్రతిభను కలెక్టర్ అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి డి. భో జన్న, మండల ప్రత్యేక అధికారి అంజి ప్రసాద్, తహ సీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీఓ పుష్పలత,అధికారులు,ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ లాంటి గొప్ప పార్టీ లేనే లేదు

## అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు







**వనపర్తి జిల్లా, అక్టోబర్ 14(సమయం న్యూస్) :** వనపర్తి జిల్లా కేంద్రంలో దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో సంఘటన సృజన అభియాన్ కార్యక్రమానికి వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ అధ్యక్షతన సభకు ముఖ్యఅతిథిగా పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వి నారాయణస్వామి , తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారుఈ సందర్భంగా పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జిల్లా అధ్యక్ష పదవిని ప్రతిష్టాత్మకంగా తీసుకొని వారిని నియమించడానికి నన్ను ఇక్కడికి పంపించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఏ ఎన్నిక జరిగిన పారదర్శకంగా నిర్వహిస్తుంటారని అన్నారు. అన్ని రాష్ట్రాలలో ఏఐసీసీ ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు నియామకం కోసం ప్రత్యేక అబ్జర్వర్లను నియమించి అభిప్రాయ సేకరణ జరుపుతూ , అభ్యర్థుల నుండి స్వీకరణ పత్రాలను స్వీకరిస్తున్నామని తెలిపారు. బ్లాక్ స్థాయిలో నేతల అభిప్రాయంతో పాటు నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించి అందరి అభిప్రాయం తీసుకుని ఈనెల 20 తేదీ వరకు అభ్యర్థుల స్వీకరణ పత్రాలు స్వీకరించి ఏఐసీసీకి వివరాలను ఇస్తామని వారి నిర్ణయం మేరకే జిల్లా అధ్యక్ష పదవి ఇస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి గారు మాట్లాడుతూరాహుల్ గాంధీ గారు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ రేపు కేంద్రంలో అధికారంలోకి రావాలని గట్టి సంకల్పంతో జిల్లా అధ్యక్ష పదవిని కాంగ్రెస్ పార్టీకి మూల స్తంభం గా భావించి ఏఐసీసీ సీనియర్ నాయకులతో, అభిప్రాయాలను స్వీకరించి జిల్లా అధ్యక్ష పదవులు ఇస్తున్నారని అన్నారు. జిల్లా అధ్యక్ష పదవి నియామక కోసం పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వి, నారాయణస్వామి నియమించడం శుభ పరిణామం అన్నారు. నారాయణస్వామి భారత దేశ ప్రధాని మన్మోహన్ సింగ్ క్యాబినెట్లో కేంద్ర మంత్రిగా పనిచేశారని, ఆ తర్వాత జరిగిన పుదుచ్చేరి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజర్టీ గెలవడంతో నారాయణస్వామి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారని తెలిపారు. పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల కన్నా ముందు నారాయణస్వామి ఆ రాష్ట్ర పీసీసీగా ఉన్న సమయంలో ఆ రాష్ట్ర ఇన్చార్జిగా నేను పని చేశానని ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి నారాయణస్వామి గారు ముఖ్యమంత్రిగా పనిచేశారని తెలిపారు. లిఈ మధ్యకాలంలో నేను నా సెక్యూరిటీ సిబ్బందిని తొలగించిన సమయంలో కొందరి నాయకులు అన్నం పెట్టలేక తీసివేశారని నాపై విమర్శలు చేస్తున్నారని కానీ నేను మీనాక్షి నటరాజన్ గారిని ఆదర్శంగా తీసుకొని నా సెక్యూరిటీ సిబ్బందిని తొలగించానని తెలిపారు కాంగ్రెస్ పార్టీ చాలా గొప్ప పార్టీ అని కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడమే వారి అదృష్టంగా భావించాలని తెలిపారు. భారతదేశాని బ్రిటిష్ వారి బానిస సంకెళ్ల నుంచి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలను కాంగ్రెస్ పార్టీ ఉధృతం చేసి భారతదేశానికి స్వాతంత్రం తెచ్చారని తెలిపారు. సుభాష్ చంద్రబోస్ గారిని, సర్దార్ వల్లభాయ్ పటేల్ గారిని బిజెపి పార్టీ మా నాయకులుగా చిత్రీకరించుకుంటూ లబ్ధి పొందుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజల నుండి వచ్చిన నాయకత్వాన్ని ప్రజల ద్వారానే ఎంపిక చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అన్నారు. భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ లాంటి గొప్ప పార్టీ లేనే లేదు అని అన్నారు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి 10 సంవత్సరాలు గత ప్రభుత్వ అరాచకాలను ఎదుర్కొని నిలబడిన నికార్సైన కాంగ్రెస్ నాయకునికి పదవి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి పరిశీలకులు %మీాజ% అమీర్ అలీ ఖాన్ గారు ,సంధ్యారెడ్డి రెడ్డి గారు, శ్రీనివాస్ గౌడ్ గారు , వనపర్తి %మీాూ% తుడి మెగారెడ్డి గారు, టీపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

# రెండో టెస్టులో భారత్ ఘన విజయం

## 7 వికెట్ల తేడాతో వెస్టిండీస్ పై విక్టరీ... గిల్ కెప్టెన్సీలో 2-0తో తొలి సిరీస్ సొంతం




శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో టీమిండియా తొలి టెస్ట్ సిరీస్ నెగ్గింది. ఢిల్లీలో వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్టులో భారత్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదటి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత, పర్యాటక జట్టు విండీస్‌ను ఫాలో-ఆన్ ఆడించింది. తొలి టెస్టులో ఎదురైన సీన్ దాదాపు రిపీట్ అయింది. అయితే, వెస్టిండీస్ బ్యాటర్లు రెండో ఇన్నింగ్స్ లో తమ పోరాటాన్ని చూపారు. ఈసారి చాలా ధైర్యంగా, నిలకడగా భారత బౌలర్లను ఎదుర్కొన్న తీరు అమోఘం. అయితే భారత్ ఛేదించడానికి 121 పరుగుల సాధారణ లక్ష్యాన్ని ఇచ్చింది విండీస్ జట్టు. 4వ రోజు ఆట ముగిసే సమయానికి భారత్ ఒక వికెట్ నష్టపోయి 63 పరుగులు చేసింది. ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలినా, భారత్ సునాయాసంగా విజయం సాధించింది.కేఎల్ రాహుల్ ఈ సిరీస్‌లో అద్భుతంగా రాణించాడు. కీలక సమయాల్లో నిలకడగా బ్యాటింగ్ చేశాడు. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీ (100 పరుగులు) సాధించాడు. ఇప్పుడు రెండో మ్యాచ్‌లో వెస్టిండీస్ నిర్దేశించిన స్కోర్‌ను ఛేజింగ్ చేసే క్రమంలో హాఫ్ సెంచరీ చేశాడు. 58 పరుగులతో మ్యాచ్ ముగించాడు. నిన్న మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ త్వరగా అవుట్ అయిన తర్వాత పరిస్థితులను చక్కదిద్దాడు. తాజా ఇన్నింగ్స్ తో టెస్ట్ ఫార్మాట్‌లో రాహుల్ ఖాతాలో 20 అర్ధ సెంచరీలు, 11 సెంచరీలు ఉన్నాయి. సాయి సుదర్శన్ 76 బంతుల్లో 39 పరుగులు చేసి ఔటయ్యాడు. రెండో టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లోనూ 87 పరుగులతో రాణించాడు. ఫీల్డింగ్ లోనూ మెరిశాడు. మొదటి టెస్ట్‌లో 50 పరుగులు, ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో 129 పరుగులు చేసిన శుభ్‌మన్ గిల్ 4వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగి కేవలం 13 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత ధ్రువ్ జురెల్, కేఎల్ రాహుల్ విజయానికి కావాల్సిన పరుగులు చేశారు.విండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో టీమిండియా ఎపెనర్ యశస్వి జైస్వాల్ 219 పరుగులతో సిరీస్‌ను టాప్ స్కోరర్‌గా ముగించాడు. రెండో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో అతను చేసిన 175 పరుగులు సిరీస్ లో అత్యుత్తమ స్కోరు. జైస్వాల్ తర్వాత కేఎల్ రాహుల్ (196 పరుగులు), శుభ్‌మన్ గిల్ (192) ఉన్నారు. వికెట్లలోనూ భారత బౌలర్లు ఆధిపత్యం చెలాయించారు. లెఫ్టార్మ్ స్పిన్నర్, చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ 12 వికెట్లతో అగ్ర స్థానంలో నిలవగా, ఆ తర్వాత స్థానాల్లో ఉన్న మహ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా వరుసగా 10, 8 వికెట్లు తీశారు.

**భారత్ తొలి ఇన్నింగ్స్ 518/5 వద్ద డిక్లేర్**

జైస్వాల్ (175), శుభ్‌మన్ గిల్ (129 నాటౌట్), ధ్రువ్ జురెల్ (44), నితీశ్ రెడ్డి (43) రాణించారు.
కుల్‌దీప్ యాదవ్ (5/82), జడేజా (3/46)
భారత్ రెండో ఇన్నింగ్స్ 124/3
వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ : 248 ఆలౌట్
రెండో ఇన్నింగ్స్: 390 ఆలౌట్
కాంప్‌బెల్ (115), షై హోప్ (103), జస్టి



# విజయం సాధించాలనే ఫాలో ఆన్ ఆడించాం

## టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్

విజయం సాధించాలనే లక్ష్యంతోనే వెస్టిండీస్‌ను ఫాలో ఆన్ ఆడించామని టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. ఆఖరి రోజు విజయానికి కావాల్సిన 6 , 7 వికెట్లు తీయడం కష్టమవుతుందని భావించే ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశాడు. న్యూఢిల్లీ వేదికగా మంగళవారం ముగిసిన రెండో టెస్ట్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను టీమిండియా 2-0తో క్లీన్ స్వీప్ చేసింది. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌కు ఇదే తొలి సిరీస్ విజయం.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 518/5 భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 248 పరుగులకు ఆలౌట్ కాగా.. భారత్‌కు 270 పరుగుల భారీ ఆధిక్యం దక్కింది. దాంతో విండీస్‌ను ఫాలో ఆన్ ఆడించి ఇన్నింగ్స్ తేడాతో గెలవాలని భారత్ భావించింది. కానీ ఈ వ్యూహం బెడిసి కొట్టింది.బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై వెస్టిండీస్ పోరాడింది. రెండో ఇన్నింగ్స్‌లో 390 పరుగుల భారీ స్కోర్ చేసింది. దాంతో ఆఖరి రోజు టీమిండియా బ్యాటింగ్ చేయాల్సి వచ్చింది. విండీస్ మరో 100-120 పరుగులు చేసి ఉంటే ఈ మ్యాచ్‌లో టీమిండియాకు విజయం కష్టమయ్యేది. ఈ క్రమంలోనే ఫాలో ఆన్ ఆడించడంపై విమర్శలు వచ్చాయి.మ్యాచ్ అనంతరం ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాన్ని శుభ్‌మన్ గిల్ వివరించాడు. 'భారత జట్టుకు సారథ్యం వహించడం గొప్ప గౌరవం. కెప్టెన్సీకి నేను అలవాటు పడుతున్నాను. పరిస్థితులకు తగ్గట్లు నిర్ణయాలు తీసుకుంటున్నాను. కండిషన్స్‌కు తగ్గట్లు ఏ ఆటగాడు పరుగులు చేస్తాడు..? ఏ బౌలర్ వికెట్ తీస్తాడనే విషయాన్ని పరిగణలోకి తీసుకొని ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. మాకు సుమారు 300 పరుగుల ఆధిక్యం లభించింది. మేం మళ్లీ బ్యాటింగ్ చేసి 500 పరుగులు చేసినా.. ఆఖరి రోజు 5, 6 వికెట్లు తీయాల్సి వస్తే కష్టమవుతుందని భావించాం. విజయం సాధించాలనే లక్ష్యంతోనే ఫాలో ఆన్ ఆడించాం. ఆస్ట్రేలియా పర్యటనకు ముందు బ్యాటింగ్ ప్రాక్టీస్ లభించాలనే నితీష్ రెడ్డిని అప్‌దీ ఆర్డర్ ఆడించాం.ఈ మ్యాచ్‌లో అతను బౌలింగ్ చేయలేదు. విదేశాల్లోనే నేరుగా బ్యాటింగ్ చేయాల్సి వస్తే ఆటగాళ్లు ఒత్తిడికి గురవుతారు. అందుకే స్వదేశంలోనే కొందరి ఆటగాళ్లకు అవకాశం ఇచ్చి వారిని విదేశీ పర్యటనకు సిద్ధం చేయాలనుకున్నాం. నేను బ్యాటింగ్ వెళ్లినప్పుడు బ్యాటర్‌గానే నిర్ణయాలు తీసుకుంటాను. నేను 3-4 ఏళ్ల వయసు నుంచి బ్యాటింగ్ చేస్తున్నాను. కాబట్టి బ్యాటర్‌గా ఆలోచిస్తాను. ఏం చేసినా జట్టు విజయం కోసమే చేస్తాను. ఆస్ట్రేలియా పర్యటనకు సంబంధించి ఇంకా ఎలాంటి ప్రణాళికలు రచించలేదు. అది సుదీర్ఘ విమాన ప్రయాణం. ఫ్లైట్‌లో కూడా ప్లాన్ చేసుకోవచ్చు.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.

# విండీస్‌తో రెండో టెస్టులో సిరాజ్ అరుదైన ఫీట్



హైదరాబాదీ ఏస్ పేసర్ మహ్మద్ సిరాజ్ టెస్టుల్లో అరుదైన ఘనతను దక్కించుకున్నాడు. ఈ ఏడాది అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. సోమవారం నాలుగో రోజు వెస్టిండీస్ బ్యాటర్ షాయ్ హోప్ వికెట్ ను తీసిన అనంతరం ఈ ఏడాది లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ఓవరాల్ గా ఈ ఏడాది 8 మ్యాచ్ లు ఆడిన సిరాజ్.. 1575 బంతులు వేశాడు. రఫ్ గా చెప్పాలంటే 262.3 ఓవర్లను నిలకడగా బౌలింగ్ చేశాడు. మెం-త్తంమీద 37 వికెట్లను తీశాడు. అతని సగటు 26.91 కావడం విశేషం. ఓవరాల్ గా తను ఈ ఏడాది టెస్టుల్లో 39 మెయిడిన్లు వేశాడు. అలాగే 996 పరుగులను సమర్పించుకున్నాడు. తన అత్యుత్తమ వ్యక్తిగత ప్రదర్శన 6-70 కావడం విశేషం. ఇక 42.56 స్ట్రైక్ రేట్ తో 3.79 ఎకానమీ రేటుతో తను బౌలింగ్ చేశాడు. ఓవరాల్ గా తన ఖాతాలో రెండు నాలుగు వికెట్ల ప్రదర్శన, రెండు ఐదు వికెట్ల ప్రదర్శన ఉన్నాయి. వెస్టిండీస్ తో రెండో టెస్టు కుముందు 36 వికెట్లతో జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరబానీ నెంబర్ వన్ స్థానంలో ఉన్నాడు. తను ఈ ఏడాది 9 మ్యాచ్ లు ఆడి, 276.4 ఓవర్లు వేశాడు. సగటు 28.63 కాగా, 47 మెయిడిన్లను వేశాడు. ఇక వెస్టిండీస్ తో జరుగుతున్న రెండో టెస్టు ఆసక్తికరంగా సాగుతోంది. ఫాలో ఆన్ ఆడుతూ రెండో ఇన్నింగ్స్ ను కొనసాగించిన వెస్టిండీస్ సోమవారం నాలుగో రోజు 118.5 ఓవర్లలో 390 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో భారత్ ముందు 121 పరుగుల టార్గెట్ ను నిర్దేశించింది. ఇక ఈ మ్యాచ్ లో నాలుగో రోజు బ్యాటింగ్ చేసి, ఓపెనర్ జాన్ క్యాంబెల్ (199 బంతుల్లో 115, 12 ఫోర్లు, 3 సిక్సర్లు), షాయ్ హోప్ (214 బంతుల్లో 103, 12 ఫోర్లు, 2 సిక్సర్లు) సెంచరీలతో సత్తా చాటారు. మూడో వికెట్ కు వీరిద్దరూ కలిసి 177 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. దీంతో టీమిండియా ముందు 100ం రన్స్ టార్గెట్ ఉంచగలిగింది. బౌలర్లలో కుల్దీప్ యాదవ్, జస్ ప్రీత్ బుమ్రాకు మూడేసి వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ ప్రారంభించిన భారత్.. ఆటముగిసేసరికి 18 ఓవర్లలో వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో యశస్వి జైస్వాల్ (8) త్వరగా ఔటవగా, మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ (25 బ్యాటింగ్), వన్ డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ (30 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ఇంకా విజయానికి భారత్ కు 58 పరుగులు కావాలి. తొలి టెస్టును ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో గెలిచిన భారత్.. రెండు టెస్టుల సిరీస్ లో 1-0తో ఆధిక్యంలో ఉంది. మ్యాచ్ కు మంగళవారం ఆఖరిరోజు. దాదాపు లంచ్ విరామం లోపలే ఈ మ్యాచ్ ఫలితం తేలే అవకాశం ఉంది. ఇక తొలి ఇన్నింగ్స్ ను భారత్ 5 వికెట్లకు 518 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. జైస్వాల్ (175) టాప్ స్కోరర్ గా నిలిచాడు. మరోవైపు తమ తొలి ఇన్నింగ్స్ లో విండీస్ 248 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో 270 పరుగుల లీడ్ ఇండియాకు దక్కింది.

# కోహ్లీ, రోహిత్‌కు ఆస్ట్రేలియా పర్యటన కీలకం

## మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి అభిప్రాయం

టీమిండియా మాజీ కెప్టెన్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల భవితవ్యం ఆస్ట్రేలియా పర్యటనతో తేలనుందని మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి అభిప్రాయపడ్డాడు. ఈ సిరీస్‌లో మెరుగైన ప్రదర్శన కనబర్చడంతో పాటు ఫామ్, ఫిట్‌నెస్ కొనసాగిస్తే వన్డే ప్రపంచకప్ 2027 వరకు కొనసాగుతారని తెలిపాడు. టీ20, టెస్ట్ ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ, రోహిత్ కేవలం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్న సంగతి తెలిసిందే. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే తమ లక్ష్యమని ఈ ఇద్దరూ ఆటగాళ్లు తెలిపారు. అందుకు సన్నదం కూడా అవుతున్నారు. ఐపీఎల్ 2025 సీజన్ అనంతరం పూర్తిగా ఇంటికే పరిమితమైన ఈ ఇద్దరూ సీనియర్ ఆటగాళ్లు.. ఆస్ట్రేలియా పర్యటనకు సిద్ధమవుతున్నారు. అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది.తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న రవిశాస్త్రి.. రోహిత్, కోహ్లీ భవితవ్యంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'వన్డే ప్రపంచకప్ ప్రణాళికల్లో ఉన్నందుకే రోహిత్, కోహ్లీ



ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపికయ్యారు. అయితే ఫామ్, ఫిట్‌నెస్‌పైనే వారి ప్రపంచకప్ భవితవ్యం ఆధారపడి ఉంది. ఫామ్ కొనసాగిస్తూ ఫిట్‌గా ఉంటేనే రెండేళ్ల తర్వాత జరిగే ప్రపంచకప్‌లో చోటు దక్కుతుంది. వారి భవిష్యత్తుపై నిర్ణయం తీసుకునే దిశగా ఆస్ట్రేలియాతో సిరీస్ వారిద్దరికీ కీలకం. ఈ సిరీస్‌తో వారికి వారే తమ కెరీర్‌పై ఓ నిర్ణయానికి రావొచ్చు. కుర్రాళ్ల నుంచి పోటీ పెరుగుతుందని ఈ ఇద్దరికీ తెలుసు. జట్టు ప్రణాళికల్లో ఉండాలంటే ఏం చేయాలో వారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.'అని రవిశాస్త్రి చెప్పుకొచ్చాడు.

**ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపికైన భారత వన్డే జట్టు:**

శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్(కీపర్), ధ్రువ్ జురెల్, యశస్వి జైస్వాల్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ.


**వన్డే షెడ్యూల్..**

తొలి వన్డే: అక్టోబర్ 19(ఆదివారం),పెర్త్, ఉదయం 9 గంటలకు
రెండో వన్డే: అక్టోబర్ 23(గురువారం), అడిలైడ్, ఉదయం 9 గంటలకు
మూడో వన్డే: అక్టోబర్ 25(శనివారం), సిడ్నీ , ఉదయం 9 గంటలకు

# వ్యూస్ కోసమే హర్షిత్ రాణాపై విమర్శలు

## క్రిష్ శ్రీకాంత్‌పై గౌతమ్ గంభీర్ ఆగ్రహం

టీమిండియా మాజీ క్రికెటర్ క్రిష్ శ్రీకాంత్‌పై గౌతమ్ గంభీర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. యూట్యూబ్ వ్యూస్ కోసం యువ క్రికెటర్ అయిన హర్షిత్ రాణాపై విమర్శలు గుప్పిస్తారా? అని మండిపడ్డాడు. ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేసిన వన్డే, టీ20 జట్లలో హర్షిత్ రాణాకు చోటు దక్కడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమైన సంగతి తెలిసిందే.గౌతమ్ గంభీర్‌కు ప్రియ శిష్యుడు కావడంతోనే హర్షిత్ రాణాకు మూడు ఫార్మాట్లలో అవకాశాలు దక్కుతున్నాయని క్రిష్ శ్రీకాంత్‌తో పాటు పలువురు నెటిజన్లు ఆరోపించారు. మూడు ఫార్మాట్లలో ఆడే ప్రతిభ హర్షిత్ రాణాకు లేదని అభిప్రాయపడ్డారు. వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ అనంతరం గంభీర్ మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా హర్షిత్ రాణాపై వచ్చిన విమర్శలను గంభీర్ ముందు ప్రస్తావించగా ఘాటు వ్యాఖ్యలు చేశాడు.'యూట్యూబ్ వ్యూస్ కోసం 23 ఏళ్ల ఆటగాడిని విమర్శించేందుకు సిగ్గుండాలి. ఇలా మాట్లాడటం అన్యాయం. హర్షిత్



రాణా తండ్రి మాజీ చీఫ్ సెలెక్టర్ కాదు. మాజీ క్రికెటర్ కూడా కాదు. చివరకు ఎన్‌ఆర్ఐ కూడా కాదు. అతను ఎవరి మద్దతు లేకుండా తన సొంత ప్రతిభతో క్రికెట్ ఆడుతున్నాడు. అవకాశం వచ్చినప్పుడల్లా మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడు. ఆటగాళ్లను వ్యక్తిగతంగా లక్ష్యం చేస్తూ మాట్లాడటం సరికాదు. వారి ప్రదర్శన గురించి మాట్లాడండి. ఆటగాళ్ల ప్రదర్శనను పరిశీలించేందుకు సెలెక్టర్లు ఉన్నారు. సోషల్ మీడియా వేదికగా ఓ 23 ఏళ్ల యువకుడిపై ఘాటైన విమర్శలు చేస్తే.. అతని మానసిక స్థితి ఏం కావాలి?భవిష్యత్తులో మీ పిల్లలు క్రికెట్ ఆడి.. వారు వ్యక్తిగత దూషణకు గురైతే ఈ పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి. అతను 23 ఏళ్ల కుర్రాడు. అతనిది 33 ఏళ్ల వయసు కాదు. హెడ్ కోచ్‌గా నన్ను విమర్శించండి. నేను భరించగలను. కానీ 23 ఏళ్ల కుర్రాడిపై అనవసర విమర్శలు చేయడం భావ్యం కాదు. భారత క్రికెట్ పట్ల నైతిక బాధ్యత ఉండాలి. మీ యూట్యూబ్ ఛానెల్ వ్యూస్ కోసం ఇలాంటి విమర్శలు చేయకూడదు. ఇది హర్షిత్ రాణా విషయంలోనే కాదు.. భవిష్యత్తులో ఏ ఆటగాడిపై కూడా ఇలా వ్యక్తిగత విమర్శలు చేయకూడదు.'అని క్రిష్ శ్రీకాంత్‌ను ఉద్దేశించి గంభీర్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు.

15-10-25 Samayam_Layout 1 10/15/2025 1:21 AM Page 12





# చిరుతో జత కట్టేందుకు వస్తున్న వెంకీ




టాలీవుడ్‌లో తనదైన శైలిలో కామెడీ, ఎమోషన్ మేళవించి ప్రేక్షకులను మెప్పించిన సూపర్‌హిట్ దర్శకుడు అనిల్ రావిపూడి. మెగాస్టార్ చిరంజీవితో కలిసి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్ తో ఒక కమర్షియల్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో సినిమా వస్తుందన్న వార్తతోనే ఫ్యాన్స్ ఉత్సాహంలో మునిగిపోయారు. వెంకటేష్‌తో 100 కోట్ల క్లబ్‌లో చేరిన అనిల్.. ఈసారి చిరుతో మరింత భారీ సక్సెస్ అందుకోవడం ఖాయమని మెగా అభిమానులు నమ్ముతున్నారు. ఇకపోతే ఫిలిం సర్కిల్స్‌లో ఈ సినిమా గురించి మరో సెన్సేషనల్ అప్డేట్ హల్‌చల్ చేస్తోంది. అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ హిట్లు ఇచ్చిన విక్టరీ వెంకటేష్, ఇప్పుడు చిరు సినిమాలోనూ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఈ వార్త చాలా రోజులుగా చర్చనీయాంశమవుతున్నా.. వెంకటేష్ షూటింగ్‌లో పాల్గొనకపోవడంతో కొంత అనుమానం నెలకొంది. అయితే ఇప్పుడు ఆ సందేహాలన్నిటికీ చెక్ పెడుతూ వెంకటేష్ అక్టోబర్ 21 నుంచి మెగాస్టార్‌తో కలిసి షూటింగ్‌లో జాయిన్ కానున్నారు. అనిల్ రావిపూడి మార్క్ ఫన్‌తో పాటు ఎమోషన్ కలబోసిన పాత్రలో వెంకటేష్ కనిపించబోతున్నారని మేకర్స్ చెబుతున్నారు. దీంతో చిరు, వెంకీ కాంబినేషన్ మళ్లీ తెరపై చూడబోతున్న అభిమానులు సూపర్ ఎక్సైటెడ్‌గా ఉన్నారు. మొత్తానికి, మన శంకర వరప్రసాద్ గారు చిత్రం టాలీవుడ్‌లో సంక్రాంతి బరిలో భారీ సంచలనాన్ని సృష్టించబోతుందనే నమ్మకం పెరుగుతోంది.



## సినిమాల్లో విఎఫ్ఎక్స్ కీలక భూమిక

ఈ మధ్య అనేక సినిమాలు ఆలస్యం కావడం..దానికి విఎఫ్ఎక్స్ కోసం ఆలస్యం అయ్యిందని దర్శకులు చెప్పడం చూస్తున్నాం. సినిమాల్లో ఇప్పుడు విఎఫ్ఎక్స్ కీలకంగా మారింది. సినిమాలలెవల్ పెంచేది అవే. టాలీవుడ్ సినిమాల లెవెల్ తారాస్థాయికి చేరడంలో వీటి పాత్ర ఎందో ఉందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. సినిమా మేకింగ్ లో కొత్త టెక్నాలజీస్ ముఖ్య పాత్ర వహిస్తున్నాయి. ముఖ్యంగా పాన్ ఇండియా మూవీలలో 'గ్రాఫిక్స్' ప్రేక్షకుల కోసం భారీ విజువల్ ఎక్స్పీరియన్స్ ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ మధ్య సినిమాలను గమనిస్తే.. భారీ చిత్రాలు చెప్పిన టైంలో ప్రేక్షకులు ముందుకు రావడం కష్టం అవుతుంది. భారీ విజువల్ ఎఫెక్ట్స్ తో రూపొందుతున్న పాన్-ఇండియా సినిమాల రీసెంట్ రిలీజ్‌లు గ్రాఫిక్స్ ఆలస్యాల కారణంగా వాయిదా పడడం సాధారణంగా మారింది.ప్రస్తుతం సినిమాలలో విజువల్ ఎఫెక్ట్స్ కీ రోల్ ప్లే చేస్తూ.. ఇండియన్ సినిమాను గ్లోబల్ రేంజ్‌కి తీసుకెళ్తున్నాయి. ముఖ్యంగా పీరియాడిక్, హిస్టారికల్ సినిమాల్లో గ్రాఫిక్స్ మరింత కీలకంగా మారుతోంది. మేకర్స్ ఈ క్రాఫ్ట్‌పై ఎక్కువ టైం కేటాయిస్తూ భారీగా ఖర్చులు పెట్టుతున్నారు. అయితే కొంతమంది మేకర్స్ ఈ పరిస్థితిని తక్కువ బడ్జెట్‌లో బెస్ట్ క్వాలిటీ అవుట్‌పుట్ ఇవ్వడం ద్వారా ప్రేక్షకులను ఆశ్చర్య పరుస్తున్నారు. 'మిరాయి' వంటి సక్సెస్ స్టోరీస్ టాలీవుడ్‌కు కొత్త దిశను చూపించాయని అనవచ్చు. ఇదివరకు 'హనుమాన్' సినిమా కూడా అంతే. ఈ నేపథ్యంలో పాత గ్రాఫిక్స్ టీమ్స్ స్థానంలో కొత్త టీమ్స్ ఎంపిక చేయడం జరుగుతోంది. ఇలా రాబోయే సినిమాల్లో గ్రాఫిక్స్ విషయంలో కొత్త ట్రెండ్ ఏర్పడుతోంది. చివరికి ఈ ఫార్ములా అన్ని సినిమాలకు వర్క్ అవుతుందా అనే సందేహం మాత్రం కొనసాగుతూనే ఉంది.




## అన్ని ఉద్యోగాలు వేరు..నటన వేరు

### టూమచ్ వ్యాఖ్యలపై కాజోల్ క్లారిటీ

ఇటీవల సెలబ్రిటీ టాక్ షో 'టూ మచ్'లో బాలీవుడ్ నటి కాజోల్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. నటీనటులు ఒత్తిడికి గురవుతారని తెలుపుతూ కార్పొరేట్ ఉద్యోగస్థులతో పోల్చారు. ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. తాజాగా ఆమె తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు. ప్రతి వృత్తిని తాను గౌరవిస్తానని తెలిపారు. అన్ని ఉద్యోగాలు వేరు, నటన వేరు. షూటింగ్ సమయంలో నటీనటులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. మేం 'ది ట్రయిల్' రెండో సీజన్ కోసం ఒక ప్రాంతానికి వెళ్లాం. 40 రోజులు విరామం లేకుండా చిత్రీకరించాం. ఆ రోజుల్లో మేం ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. సరిగ్గా తినాలి. ఎప్పుడూ ఒకే లుక్‌లో ఉండాలి. అలా ఉండడం చాలా ఒత్తిడిగా ఉంటుంది. ఇది మిగతా ఉద్యోగులకు ఉండదు. ఆ ఉద్దేశంతోనే నేను పోలిక చెప్పాను. ఆఫీసులలో ఉన్నట్లు నటీనటులకు బ్రేక్ టైం ఉండదు. 9 నుంచి 5 వరకూ ఉద్యోగం చేసేవారు మధ్యలో టీ బ్రేక్ తీసుకోవచ్చు. లేదంటే కొంత సమయం విశ్రాంతి తీసుకోవచ్చు. యాక్టర్స్ అలా చేయలేరు. షూటింగ్ లో విరామ సమయంలో కూడా అందరి కళ్లు నటీనటుల పైనే ఉంటాయి. నవ్వినా, కదులుతున్నా, కూర్చున్నా.. ఏం చేసినా ప్రతిక్షణం పరిశీలిస్తూనే ఉంటారు' అని కాజోల్ తెలిపారు.

## 23న ఓటిటిలోకి ఓజి మూవీ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భారీ చిత్రం 'ఓజి సాహో ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటించగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలాన్ గా నటించాడు. డివివి దానయ్య నిర్మించిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య సెప్టెంబరు 25న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. ఈ సినిమా భారీ వసూళ్లు రాబడుతూ ఇంకా థియేటర్స్ లో రన్ అవుతోంది. ఇప్పటి వరకు వరల్డ్ వైడ్ గా రూ. 310 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇంతటి సంచనాలు సృష్టించిన ఓజి ఇప్పుడు ఓటీటీ స్ట్రీమ్రింగ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను రిలిజ్ కు ముందే భారీ ధరకు కొనుగోలు చేసింది ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ప్లిక్స్. ఇప్పుడు తమ ఓటిటీలో స్ట్రీమింగ్ చేసేందుకు డేట్ ఫిక్స్ చేసింది. ఈ నెల 23నుండి నెట్ ప్లిక్స్ లో స్ట్రీమ్రింగ్ కు రానుంది ఓజి. 28 రోజుల థియేటర్ రన్ తర్వాత ఓటీటీ స్ట్రీమ్రింగ్ కు వస్తోంది. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడతో పాటు హిందిలోను డిజిటల్ రిలీజ్ కాబోతుంది. థియేటర్స్ లో సంచలనం సృష్టించిన ఈ సినిమా క్షిలో ఎలాంటి వ్యూస్ రాబడుతుందో చూడాలి.



## థమకు పోటీగా వస్తోన్న 'ఏక్ దీవానేకి దీవానియాత్'

మడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో ఫిఫ్త్ ఇన్ స్టాల్ మెంట్ మూవీగా వస్తున్న థమ అక్టోబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆయుష్మాన్ ఖురానా, రష్మిక హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు ముంజ్యా ఫేం ఆదిత్య సర్పోత్థర్ దర్శకుడు. సికిందర్ ఫ్లాప్ తర్వాత నేషనల్ క్రష్ నుండి వస్తోన్న బాలీవుడ్ ఫిల్మ్ ఇదే. ఈ సినిమా కోసం భారీగా ఖర్చుపెట్టింది మడాక్ ఫిల్మ్స్. బాలీవుడ్ ప్రేక్షకులు ఈ ఏడాది హిస్టారికల్ డ్రామా తర్వాత కాస్తో కూస్తో ఆడియన్స్ కనెక్ట్ అయ్యారంటే అవి రొమాంటిక్ లవ్ స్టోరీలకే. సైయారాకు బ్లాక్ బస్టర్ హిట్టిచ్చిన బీ టౌన్ ఆడియన్స్. గతంలో ఫ్లాపైన రొమాంటిక్ స్టోరీ 'సనమ్ తేరీ కసమ్'ను ఈ ఏడాది రీ రిలీజ్ చేస్తే సూపర్ హిట్ చేశారు. ఈ సినిమా ఇచ్చిన స్పూర్తితో హర్షవర్ధన్ రాణెళి మరో సారి రొమాంటిక్ డ్రామా 'ఏక్ దీవానేకి దీవానియాత్' తో థమకు పోటీగా అక్టోబర్ 21నే దిగబోతున్నాడు. థమతో హిట్ కొట్టాలని గట్టింగా కోరుకుంతుంది రష్మిక. అందుకోసం అందాలు కూడా ఆరబోసింది. మరి నార్త్ ఆడియన్స్ ఈ దీవాళికి ఎవరి ఖాతాలో హిట్టాస్తారే చూడాలి.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**